


'రాజముద్ర' తెలుగు దినపత్రికలో ప్రకటనల కోసం సంప్రదించగలరు
సెల్ : 9182 474 575



www.rajamudranews.com

# అక్షర రాజముద్ర

ప్రతి అక్షరం - ప్రజల కోసం | తెలుగు దిన పత్రిక

AKSHARA RAJAMUDHRA | RNI No: TELTEL/2024/86684



## విలేకరులు కావలెను

'రాజముద్ర' తెలుగు దినపత్రికలో పని చేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. తెలుగు భాషలో ప్రావీణ్యం, ప్రజా సమస్యలపై పోరాట స్ఫూర్తి, సమస్యలపై గళమెత్తగల వ్యక్తిత్వం, కలంతో ప్రశ్నించే ధైర్యం ఉన్నవారికి ఆహ్వానం పలుకుతోంది.

సంప్రదించాల్సిన చిరునామా..

సెల్ : 9182 474 575



| మేడ్చల్-మల్కాజ్‌గిరి | శుక్రవారం | 10.04.2026 | సంపుటి: 3 | సంచిక: 69 | పేజీలు : 8 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| MEDCHAL-MALKAJGIRI | FRIDAY | 10.04.2026 | V0LUME : 3 | ISSUE : 69 | PAGES: 8 | COST: 2/- |




## సమాజంలో మార్పునకు విద్యార్థి ఉద్యమమే నాంది

ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల ఎన్ఎస్‌యూఐ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు

హైదరాబాద్, ఏప్రిల్ 9:
చదువు నేర్పిన వివేకం పోరాట పటిమగా మారినప్పుడే దేశ చరిత్ర మారుతుంది.. సమాజంలో ఏ విప్లవాత్మక మార్పు రావాలన్నా దానికి విద్యార్థి ఉద్యమమే తొలి అడుగు.. ఇది చరిత్ర నిరూపించిన సత్యం

మిగతా 2వ పేజీలో..

# జూన్ 2 నుంచి పాఠశాలల్లో అల్పాహారం

ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం
ప్రతి బిడ్డ విద్యకి ఏ లోటూ లేకుండా చూస్తాం
డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



బోనకల్లు, ఏప్రిల్ 9:
ఏ ఆయుధమూ తెలంగాణ బిడ్డలను నిలబెట్టలేదంటూ అక్షరాన్ని ఆయుధంగా మలుచుకుని బాగా చదువుకుని ఉన్నత స్థితికి ఎదగాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విద్యార్థులకు ఉద్బోధించారు. అక్షరం ద్వారానే అంతరాలు లేని ఆదర్శ సమాజం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. బోనకల్లు మండల కేంద్రంలో ప్రభుత్వ

మిగతా 2వ పేజీలో..



## కాళేశ్వరం పనుల్లో వేగం పెంచండి

- అత్యవసరంగా మరమ్మతులు వేగవంతం చేయాలని ఆదేశం
- అన్ని సంస్థల సమన్వయంతో ప్రత్యేక బృందం ఏర్పాటు
- మేడిగడ్డ బ్యారేజీపై సమగ్ర పరిశీలన అవసరం
- 500 బోరు బావుల తవ్వకాలకు కార్యాచరణ సిద్ధం నాణ్యత ప్రమాణాలతో పనులు, నిధులపై పూర్తి భరోసా?

4



## యూనిఫామ్, అవినీతి కలిసి ఉండవు..!

పోలీసులకు డీజీపీ స్ట్రాంగ్ వార్నింగ్
అవినీతి ఆలోచనకు చోటు ఇవ్వొద్దు
వరుసగా ఏసీబీ దాడుల్లో పోలీసు సిబ్బంది పట్టుబడుతున్న ఘటనలపై తీవ్ర ఆందోళన
లంచాలు తీసుకుంటే కఠిన చర్యలు తప్పవని స్పష్టం

2

# తప్పు ఒప్పుకో.. ప్రజలకు క్షమాపణ చెప్పు

- సీఎం సహా మంత్రులందరూ అవినీతిపరులేనన్న పొంగులేటి
- అవినీతి బట్టబయలయ్యే సరికి ఫ్రస్ట్రేషన్‌లో ఉన్నారు
- అందుకే తిట్ల దండకం ఎత్తుకున్నారు
- బీఆర్ఎస్ నేత హరీష్ రావు

2





3

# సమగ్ర ట్రామా కేర్ పాలసీ ప్రారంభం

రోడ్డు ప్రమాద బాధితులకు ఎంతో ఉపయుక్తం
కొండాపూర్‌లో క్రిటికల్ కేర్ బ్లాక్ నిర్మాణానికి శంకుస్థాపన
మీడియాతో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్

## రాష్ట్రం కోసం కేసీఆర్‌తో కలిసి పనిచేస్తా

• ఆయన పాలనే బెటర్



- నష్టపోయిన ప్రతి రైతునూ ఆదుకున్నారు
- తెలంగాణ ఏర్పాటు కేసీఆర్ వల్లనే సాకారమైంది
- మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు
- త్వరలో బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు ప్రకటన

3



3

## నిబద్ధత కలిగిన నేత జీవన్‌రెడ్డి

కేసీఆర్‌జీవన్‌ల అనుబంధం ఈనాటిది కాదు
సీఎం రేవంత్, ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు
జగిత్యాల వెళ్లి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించిన కేటీఆర్

## ఎమ్మెల్యే పల్లాకు సైబర్ నేరగాడి బురిడీ

- కేంద్ర పథకం పేరు చెప్పి రూ.లక్ష లూటీ
- పోలీసులను ఆశ్రయించిన జనగామ ఎమ్మెల్యే



2



2

## పుష్కరాలకు విస్తృత ఏర్పాట్లు చేయాలి

- సీఎస్ రామకృష్ణారావు



## నారీశక్తిని బలోపేతం చేద్దాం

- మహిళా రిజర్వేషన్ బిల్లుపై ప్రధాని మోదీ పిలుపు

4

## జీవన్‌రెడ్డిని అన్ని విధాలా ఆదరించాం

- గతంలో కేసీఆర్ పాలనను విమర్శించింది మరిస్తే ఎలా
- మీడియాతో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్‌గౌడ్

హైదరాబాద్, ఏప్రిల్ 9 :
మాజీ మంత్రి జీవన్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరబోతున్న సందర్భంగా టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. జీవన్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ చాలా చేసిందని ప్రస్తావించారు. ఆయనకు ఉన్నతమైన గౌరవం ఇచ్చిందన్నారు. జీవన్ రెడ్డికి కాంగ్రెస్ 14సార్లు బీ ఫాం ఇచ్చిందని గుర్తుచేశారు. గురువారం గాంధీ భవన్‌లో

మిగతా 3వ పేజీలో..





2

## ట్రాఫిక్ చిక్కుముడి విప్పేందుకు యత్నం

షేక్‌పేట నుంచి మాసాబ్ ట్యాంక్ వరకు మోడల్ కారిడార్
బస్సుల్లో అధికారుల ప్రయాణం.. పరిస్థితుల అధ్యయనం



### నేటి చికెన్ ధరలు

| | |
|---|---|
| ఫారం ధర లైవ్ బర్డ్ | 140 (కిలో) |
| రిటైల్ లైవ్ బర్డ్ | 167 (కిలో) |
| డ్రెస్డ్ స్కిన్‌తో | 242 (కిలో) |
| స్కిన్ లెస్ | 276 (కిలో) |

12 గుడ్ల రిటైల్ ధర ₹62

# యూనిఫామ్, అవినీతి కలిసి ఉండవు..!

- **పోలీసులకు డీజీపీ స్ట్రాంగ్ వార్నింగ్**
- **అవినీతి ఆలోచనకు చోటు ఇవ్వొద్దు**
- **వరుసగా ఏసీబీ దాడుల్లో పోలీసు సిబ్బంది పట్టుబడుతున్న ఘటనలపై తీవ్ర ఆందోళన**
- **హోంగార్డ్స్ నుంచి ఉన్నతాధికారుల వరకు నిజాయితీతో విధులు నిర్వర్తించాలని ఆదేశం**
- **లంచాలు తీసుకుంటే కఠిన చర్యలు తప్పవని స్పష్టం**

**హైదరాబాద్, ఏప్రిల్ 9:**

ఒంటిపై ఖాకీ డ్రెస్ ఉన్నప్పుడు మనసులో అవినీతి ఆలోచనకు చోటు ఉండకూడదని తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి పోలీసు సిబ్బందికి కఠిన హెచ్చరికలు చేశారు. శాంతి భద్రతలు కాపాడాల్సిన వారే అక్రమ సంపాదనకు అలవాటు పడితే వ్యవస్థకు అంతకంటే చేటు మరొకటి లేదని స్పష్టం చేశారు. బాధ్యత మరవకండి, దారి తప్పకండి అంటూ సిబ్బందిని హెచ్చరించారు. అవినీతి చర్యలకు పాల్పడితే ACB కొరడాతో సిద్ధంగా ఉందని డిపార్ట్‌మెంట్‌కు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.

ఈ మధ్య వరుస దాడుల్లో పోలీసు సిబ్బంది ACBకి పట్టుబడుతున్న ఘటనలు పెరుగుతుండటంతో డీజీపీ తీవ్రంగా స్పందించారు. ఈ ఘటనలు పోలీస్ శాఖ ప్రతిష్టను మంటగలిపేలా ఉన్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడాల్సిన పోలీసులు అక్రమ సంపాదనకు అలవాటు పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

హోంగార్డ్స్ నుంచి ఉన్నతాధికారుల వరకు అందరూ బాధ్యతతో పని చేయాలని, నిజాయితీతో విధులు నిర్వహించాలని డీజీపీ శివధర్ రెడ్డి సూచించారు. దారితప్పి లంచాలు తీసుకుంటే కఠినచర్యలు తప్పవని మరోసారి స్పష్టం చేశారు. ఫెయిర్, ఫర్మ్, ఫ్రెండ్లీ, ప్రొఫెషనల్ విధానాలే పోలీసుల లక్ష్యమని సిబ్బందికి గుర్తుచేశారు.

ఇటీవల ఏసీబీకి పట్టుబడిన ఘటనలు కూడా పోలీసు శాఖలో కలకలం రేపుతున్నాయి. ఏప్రిల్ 7న RGIA ఔట్‌పోస్ట్‌కు చెందిన ఇన్‌స్పెక్టర్ కనకయ్య, ఎస్సై సిద్దేశ్వర్ రూ.33 లక్షలు తీసుకుంటూ ఏసీబీకి చిక్కారు. మార్చి 9న మల్కాజ్‌గిరి సైబర్ క్రైమ్ విభాగానికి చెందిన ఎస్సై ప్రమోద్ గౌడ్, బాబ్ నాయక్ చెరో లక్ష రూపాయలు తీసుకుంటూ దొరికిపోయారు. ఫిబ్రవరి 10న మాదాపూర్ ఎస్సై వినయ్ రూ.50 వేల లంచంతో పట్టుబడ్డారు. గతేడాది నవంబర్ 12న ములుగు ఎస్సై విజయ్ రూ.50 వేలు తీసుకుంటూ బుక్కయ్యారు. నవంబర్ 18న మెదక్ ఎస్సై రాజేష్ రూ.30 వేలు తీసుకుంటూ దొరికిపోయారు. ఈ ఏడాది మార్చి 26న నిర్మల్ ఎస్సై అశోక్ రూ.20 వేల కోసం కక్కుర్తి పడి పట్టుబడ్డారు. జనవరి 8న వరంగల్ ఎస్సై శ్రీకాంత్ రూ.15 వేలు తీసుకుంటూ ఏసీబీ వలలో చిక్కారు. ఈ తరహా ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో యూనిఫామ్, కరప్షన్ ఒకేచోట ఉండవని డీజీపీ మరోసారి హెచ్చరించారు.

# పుష్కరాలకు విస్తృత ఏర్పాట్లు చేయాలి

**హైదాబాద్, ఏప్రిల్ 9 :**



గోదావరి నదీ పుష్కరాలకు హాజరయ్యే భక్తులకు ఏవిధమైన ఇబ్బందులు కలగకుండా విస్తృత ఏర్పాట్లు చేపట్టాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు ఆదేశించారు. గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై సచివాలయంలో గురువారం సమీక్షా సమావేశం జరిగింది. దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, కమిషనర్ హనుమంత రావు, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ నిజామాబాద్ కందకుర్తి నుండి బాసర, భద్రాచలం వరకు 8 జిల్లాల్లో గోదావరి నదీ పరివాహక ప్రాంతం ఉందని, ఈ జిల్లాల్లో పుష్కర స్నానాలకు లక్షల సంఖ్యలో భక్తజనం వచ్చే అవకాశం ఉన్నందున పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ పుష్కర ఏర్పాట్లపై ఇప్పటికే ముఖ్యమంత్రి తగు సూచనలు చేశారని, వారి ఆదేశాలకు అనుగుణంగా పుష్కర ఏర్పాట్లపై తగు ప్రతిపాదనలను రూపొందించి గోదావరి పుష్కరాలపై ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీకి సమర్పించాలని సూచించారు. ఇప్పటికే నియమించిన ఈఎన్‌సీలు, చీఫ్ ఇంజనీర్ల కమిటీ ప్రతిపాదిత పుష్కర పనులను పరిశీలించాలని ఆయన ఆదేశించారు.

# సమాజంలో మార్పునకు విద్యార్థి ఉద్యమమే నాంది

**మొదటిపేజీ తరువాయి**

అని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. అక్షరాన్ని ఆయుధంగా మలచుకొని, వ్యవస్థలోని లోపాలను ప్రశ్నించే ఆ చారిత్రక 'తొలి అడుగు'కు దశాబ్దాలుగా ఒక శక్తిమంతమైన వేదికగా నిలుస్తోంది ఎన్ఎస్‌యుఐ అని కొనియాడారు. దశాబ్దాలుగా విద్యార్థుల హక్కుల కోసం పోరాడుతూ ప్రజాస్వామ్య విలువల్ని కాపాడుతూ దేశానికి సమర్థవంతమైన నాయకత్వాన్ని అందించడంలో అది పోషిస్తున్న పాత్ర అనిర్వచనీయమని, స్ఫూర్తిదాయకమని ఆయన అన్నారు. ఎనఎస్‌యూఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్వేచ్ఛ, సమానత్వం, లౌకికవాదమే ప్రాతిపదికగా విద్యార్థి లోకాన్ని ముందుకు నడిపిస్తున్న కార్యకర్తలందరికీ తన హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. విజ్ఞానం కేవలం వ్యక్తిగత ఉన్నతికే కాదు.. సామాజిక విముక్తికి దారి చూపాలన్నారు. విలువల కోసం నిలబడే తత్వంతో ప్రతి విద్యార్థీ నవ సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

- **కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి : మంత్రి సీతక్క**


**మహబూబాబాద్, ఏప్రిల్ 9:**

జిల్లాలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలపై ప్రభుత్వం స్పందించింది. ఈ మేరకు గార్ల మండలం సీతంపేటలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మంత్రి సీతక్క ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో రైతులు దోపిడీకి గురవుతున్నారని విమర్శలు వచ్చాయి. ప్రభుత్వం దృష్టికి వెళ్లడంతో కొనుగోలు కేంద్రాలపై ఫోకస్ పెట్టారు. ఈ మేరకు మంత్రి సీతక్క రంగంలోకి దిగారు. గురువారం మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం సీతంపేటలో సీతక్క పర్యటించారు. అనంతరం స్థానిక రైతులతో మాట్లాడారు. వారి కోరిక మేరకు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. మొక్కజొన్నలు ప్రైవేట్ దళారీలకు విక్రయించి మోసపోవద్దని ఈ సందర్భంగా రైతులకు మంత్రి సీతక్క వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం క్వింటాకు రూ.2,400 గిట్టుబాటు ధర కల్పించిందని తెలిపారు. మొక్కజొన్న రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలని విజ్ఞప్తి చేశారు. కొనుగోలు కేంద్రాలను అన్నదాతలు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సీతక్క కోరారు. ఒక్క ఎకరాకు 25 క్వింటాలు మాత్రమే కొనుగోలు కాకుండా 50 క్వింటాలు పండించినా ప్రభుత్వమే కొనుగోలు చేసే విధంగా సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని మంత్రి హామీ ఇచ్చారు. రైతులు ఇబ్బంది పడకుండా పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని మంత్రి సీతక్క భరోసా ఇచ్చారు.



# తప్పు ఒప్పుకో.. ప్రజలకు క్షమాపణ చెప్పు

**వనపర్తి, ఏప్రిల్ 9 :**



అత్యంత పవిత్రమైన సచివాలయంలో పొగరులేటి (మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి) మాటలు విన్నాం.. అంబేద్కర్, బిర్లా మందిరం, అమ్మవారు, మసీదు, చర్చి పక్కనే ఉన్నా నిజాలు దాచి అబద్ధాలు మాట్లాడారు అని బీఆర్ఎస్ నేత హరీష్‌రావు విమర్శించారు. వనపర్తి జిల్లా గొల్లపల్లి రిజర్వాయర్ వద్దంటూ నిరసన వ్యక్తం చేస్తున్న రైతులకు సంఘీభావం తెలిపారు. అనంతరం రేవల్లి మండలం నాగాపూర్ గ్రామంలో ఆయన మీడియాతో మాట్లాడారు. పొంగులేటి బూతులు వింటే ఆయన ఫ్రస్ట్రేషన్ తెలుస్తున్నది.. సరకు లేనపుడు, సమాధానం లేనపుడు తిట్లు ఎత్తుకుంటారు అని అన్నారు. పొగరులేటి డిఫెన్స్‌లో పడ్డాడు.. రాష్ట్ర మంత్రిగా కాకుండా రాఘవ కన్‌స్ట్రక్షన్ అధినేతగా మాట్లాడారు.. కొడుకును కాపాడుకునే ప్రయత్నంలో పిట్ట కబుర్లు చెప్పి బయటపడాలనుకున్నాడు.. నేనొక్కన్నే అవినీతిపరుడను కాదు...సీఎం, భట్టి, జూపల్లి కృష్ణారావు సహా మంత్రులందరి కుంభకోణాల చిట్టా ఆయనే చదివారు అని అన్నారు. పొంగులేటి కాదు.. పొంగు'లూటీ' అని ఆయనే చెప్పకనే చెప్పిండు.. రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌లో జరిగిన అవినీతిని మా అధికారులే గుర్తుపట్టారు.. ఫైన్ కూడా కట్టారని ముఖ్యమంత్రి స్వయంగా చెప్పాడు.. అనుమతులు ఆలస్యం అవుతాయని మైనింగ్ మంత్రి చెప్పారు.. రెవెన్యూ, ఎలక్ట్రిసిటీ, పీసీబీ, మైనింగ్ శాఖల అధికారులు మైనింగ్ తనిఖీ చేసి అక్రమ మైనింగ్ అని నిర్ధారించారు.. పొంగులేటి చెప్పింది తప్పా.. అధికారులు చెప్పింది తప్పా.. ముఖ్యమంత్రి చెప్పింది తప్పా.. మైనింగ్ మంత్రి చెప్పింది తప్పా అని హరీష్‌రావు ప్రశ్నించారు. నువ్వేమో సంబంధం లేదని చెప్తున్నావు.. పొగరులేటి నీవి ఇంకా చాలా ఉన్నాయి.. అన్నీ బయటపెడతాం అంటూ పొగరు తగ్గించుకో అని హితవు పలికారు. పొంగులేటి రాఘవకు మైనింగ్ లేదని ఎందుకు చెప్పలేదు... అసెంబ్లీలో ఉండి కూడా నాది కాదని చెప్పలేదు.. సీఎం, మైనింగ్ మంత్రిది తప్పు అని చెప్పు.. కంటైనర్ మీద రాఘవ కన్‌స్ట్రక్షన్ పేరు ఎందుకు ఉంది.. కాంగ్రెస్ జెండా ఎందుకు ఉంది అని నిలదీశారు. పిసిబి, మైనింగ్ అధికారులు నోటీస్ ఇస్తే మీ ఉద్యోగి తీసుకున్న కాపీని నేను అసెంబ్లీలో చూపెట్టాను.. అసెంబ్లీలో వాస్తవాలు ఎందుకు చెప్పలేదన్నారు. నాదర్‌గుల్ భూములు కాపాడింది బీఆర్ఎస్ పార్టీ.. నిషేధిత భూముల జాబితాలో పెట్టింది బీఆర్ఎస్.. హైకోర్టులో కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం కొట్లాడింది.. సీలింగ్ భూములు అమ్మినవారి మీద, కొన్న వారి మీద చర్యలు తీసుకోవాలని ఆర్డర్స్ తెచ్చింది బీఆర్ఎస్.. ఎందుకు దాచిపెడుతున్నావు అని అన్నారు. డివిజన్ బెంచ్‌లో కేసు గెలిచింది బీఆరఎస్ ప్రభుత్వం కాదా అన్నారు. మీరు చెప్పినట్లు నేడు అవి ప్రభుత్వ భూములు అయితే రోజుకొక పేరు ఎందుకు మారుతుంది.. రెండున్నరేళ్లుగా భూమిని ఎందుకు స్వాధీనం చేసుకోలేదు.. ఎందుకు కంపెనీల బోర్డులు మారుతున్నాయి అని నిలదీశారు. శిల్పతో రాఘవ కంపెనీకి సంబంధాలున్నాయా లేవా? ఏ క్యూస్క్వేర్‌తో సంబంధాలు నిజామా కాదా అని అడిగారు. అవి ప్రభుత్వ భూములు అయితే హైడ్రా గడ్డి పీకుతున్నదా? ఆర్డీవో ఏం చేస్తున్నారు నిజాయతీ, చిత్తశుద్ధి ఉంటే అక్రమణదారులపై చర్యలు తీసుకోండి అని కోరారు. పొంగులూటి.. నీ బాంబులు అన్నీ తుస్సుమన్నాయి.. హైడ్రాను పంపి చిత్తశుద్ధి నిరూపించుకో.. తప్పు అయితే నాలుగు శాఖల మీద చర్యలు తీసుకో.. సీఎం అసెంబ్లీలో అబద్ధం ఆడారు అని చెప్పించు.. ఇప్పటికైనా తప్పు ఒప్పుకుని ప్రజలకు క్షమాపణ చెప్పు అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# ట్రాఫిక్ చిక్కుముడి విప్పేందుకు యత్నం

**హైదరాబాద్, ఏప్రిల్ 9:**

భాగ్యనగరంలోని కీలకమైన షేక్‌పేట్ ఫ్లై ఓవర్ నుంచి మాసాబ్ ట్యాంక్ వరకు ట్రాఫిక్ కష్టాలను తీర్చి ఈ మార్గాన్ని 'మోడల్ కారిడార్'గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వ యంత్రాంగం కసరత్తు ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్, జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో గురువారం పర్యటించారు. అధికారులందరూ ఒకే బస్సులో ప్రయాణిస్తూ మార్గమధ్యలో ఉన్న బాటిల్ నెక్‌లు, నీరు నిలిచే ప్రాంతాలు, ఆక్రమణలను పరిశీలించి తక్షణ పరిష్కార మార్గాలను సూచించారు. ఎన్‌డిఐ హాస్పిటల్ వద్ద, బృందావన్ కాలనీ రోడ్ నంబర్ 1 వద్ద కొత్తగా ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను నిర్మించాలని నిర్ణయించారు. షేక్‌పేట్ నాలా వద్ద పెలికాన్ సిగ్నల్, జీబ్రా క్రాసింగ్‌లను ఏర్పాటు చేయనున్నారు. నానల్ నగర్ జంక్షన్ వద్ద ట్రాఫిక్ సాఫీగా సాగేందుకు వీలుగా అక్కడ ఉన్న రోటరీ వెడల్పును తగ్గించి రహదారిని విస్తరించాలని అధికారులను ఆదేశించారు. రేతిబౌలి నుంచి నానల్ నగర్ వరకు ఉన్న సెంట్రల్ డివైడర్‌ను, అడ్డంగా ఉన్న చెట్లను తొలగించి రోడ్డును వెడల్పు చేయనున్నారు. ఎనఎండీసీ, డెల్ స్టోర్ ప్రాంతాల్లో మాస్టర్ ప్లాన్ ప్రకారం భూసేకరణ చేపట్టి రహదారి విస్తరణ పనులు చేపట్టాలని నిర్ణయించారు. రహదారి మధ్యలో ఉన్న రామాలయం ఆర్చ్, బొడ్రాయి, అలాగే షేక్‌పేట్ నాలా సమీపంలోని సమాధులను తొలగించి వాహనాల రాకపోకలకు మార్గం సుగమం చేయాలని కమిషనర్లు ఆదేశించారు. మాసాబ్ ట్యాంక్ ఫ్లై ఓవర్ వద్ద ఎత్తు పరిమితి బారియర్లు, హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయనున్నారు. మెహదీపట్నం వైపు ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను తరలించి, పోచమ్మ బస్తీ నుంచి రోడ్ నం.12కు నేరుగా వెళ్లేలా స్లిప్ రోడ్డును అభివృద్ధి చేయనున్నారు. ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా తక్షణమే చేయదగ్గ పనులు, దీర్ఘకాలిక పనులను గుర్తించామని సీపీ సజ్జనార్ తెలిపారు. నగరంలో ట్రాఫిక్ పనుల నిమిత్తం ప్రతి జోన్‌కు రూ.20 కోట్ల చొప్పున మొత్తం రూ.120 కోట్లు కేటాయిస్తున్నామని జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ వెల్లడించారు. కేబీఆర్ పార్క్ వద్ద పెండింగ్‌లో ఉన్న పనులను రెండేళ్లలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డి.జోయల్ డెవిస్, జి.ముకుంద రెడ్డి, ప్రియాంక ఆలా, కాజల్, కె.శ్రీనివాస్, ఎస్. రత్నాకర్, వేణుగోపాల్ రెడ్డి, డి.ధనలక్ష్మి ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఆర్టీసీలో సమ్మె సైరన్

- **ఈనెల 23 తర్వాత ఎప్పుడైనా బంద్**
- **ఈనెల 13 తర్వాత సమ్మెపై స్పష్టత ఇస్తామన్న ఆర్టీసీ జేఏసీ నేతలు**

**హైదరాబాద్ బ్యూరో:**

ఈనెల 23 తర్వాత ఎప్పుడైనా సమ్మెకు వెళ్లే అవకాశం ఉందని ఆర్టీసీ జేఏసీ ఛైర్మన్ వెంకన్న, వైస్ ఛైర్మన్ థామస్ రెడ్డి స్పష్టం చేశారు. ఆర్టీసీ క్రాస్ రోడ్‌లోని కార్మిక శాఖ కార్యాలయంలో లేబర్ డిపార్ట్‌మెంట్ అధికారులతో ఆర్టీసీ జేఏసీ నేతలు సమావేశమయ్యారు. అయితే ఈ సమావేశానికి ఆర్టీసీ అధికారులు హాజరు కాకపోవడంతో సమ్మెపై పూర్తిస్థాయిలో చర్చ జరగలేదని తెలిపారు.

ఈనెల 13న మరోసారి లేబర్ కమిషనర్, ఆర్టీసీ యాజమాన్యంతో చర్చలు జరగనున్నాయని, ఆ తర్వాత సమ్మెపై పూర్తిస్థాయిలో స్పష్టత వస్తుందని జేఏసీ నేతలు పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, యాజమాన్యం కార్మికుల సమస్యల పరిష్కారంపై దృష్టి సారించి సానుకూలంగా స్పందించాలని కోరారు. ఇప్పటికే కార్మిక శాఖకు, యాజమాన్యానికి సమ్మె నోటీసు ఇచ్చినట్లు తెలిపారు.

మార్చి నెలలోనే సమ్మె నోటీసు ఇచ్చినా ప్రభుత్వం, యాజమాన్యం స్పందించలేదని జేఏసీ నేతలు విమర్శించారు. సుమారు 38 వేల మంది కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పనిభారం పెరగడం, ఉద్యోగ భద్రత లేకపోవడం వంటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఎలక్ట్రిక్ బస్సుల పేరుతో సిబ్బందిని ఇతర జిల్లాలకు బదిలీ చేస్తున్నారని, ఆర్థిక సమస్యలు కూడా ఎదురవుతున్నాయని తెలిపారు. ఈ సమస్యలన్నింటిని పరిష్కరించడంతో పాటు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని జేఏసీ నేతలు డిమాండ్ చేశారు.

# ఎమ్మెల్యే పల్లాకు సైబర్ నేరగాడి బురిడీ

- **కేంద్ర పథకం పేరు చెప్పి రూ.లక్ష లూటీ**
- **పోలీసులను ఆశ్రయించిన జనగామ ఎమ్మెల్యే**

**జనగామ, ఏప్రిల్ 9 :**



సైబర్ నేరగాళ్ల చేతిలో సాధారణ ప్రజల నుంచి ఉన్నతమైనహోదాల్లో ఉన్నవారి వరకు ఎందరో మోసపోగా తాజాగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆ జాబితాలో చేరారు. ఈనెల 5న హైదరాబాద్‌లో ఉన్న రాజేశ్వరెడ్డికి ఓ అపరిచిత వ్యక్తి ఫోన్ చేసి తాను ఫైనాన్స్ అడిషనల్ సెక్రటరీ అనంతరామిరెడ్డి అని పరిచయం చేసుకున్నాడు. కేంద్ర ప్రభుత్వ వికసిత్ భారత్ పథకం కింద నిరుద్యోగ యువతకు రూ.10 లక్షల వరకు రుణాలు ఇచ్చే అవకాశం ఉందని, నియోజకవర్గంలో 40 మంది అర్హులైన లబ్ధిదారుల జాబితాను పంపాలని, దరఖాస్తుకు ఈరోజే చివరి రోజని ఎమ్మెల్యేపై ఒత్తిడి పెంచాడు. ఒక్కో దానికి ప్రాసెసింగ్ ఫీజు కింద రూ.2,500ల చొప్పున మొత్తం 40 మందికి రూ.లక్ష తక్షణమే ఫోన్ పే చేయాలని కోరాడు. ప్రజలకు మేలు జరుగుతుందనే ఉద్దేశంతో ఎమ్మెల్యే గంట వ్యవధిలోనే ఆ సొమ్మును నిందితుడు చెప్పిన నంబర్‌కు బదిలీ చేశారు. డబ్బులు పంపిన తర్వాత అటునుంచి ఎలాంటి స్పందన రాలేదు. దీంతో అనుమానం వచ్చి ఫైనాన్స్ అడిషనల్ సెక్రటరీకి ఫోన్ చేసి డబ్బులు వచ్చాయా అని అడిగారు. డబ్బులు రాలేదనే సమాధానంతోపాటు అసలు తాను ఫోన్ చేయలేదని ఆయన తెలిపారు. దీంతో మోసపోయినట్లు గుర్తించిన ఎమ్మెల్యే పల్లా జూబ్లీహిల్స్ పీఎస్ సైబర్ క్రైమ్ విభాగంలో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు. ఉన్నతాధికారుల పేర్లతో ఫోన్ కాల్స్ వచ్చినప్పుడు వెంటనే నగదు బదిలీ చేయకుండా సంబంధిత శాఖల ద్వారా నిర్ధారించుకోవాలని పోలీసులు సూచించారు. ఏ ప్రభుత్వ పథకానికీ వ్యక్తిగత ఫోన్ పే నంబర్లకు డబ్బులు పంపాలని అధికారులు కోరరని తెలిపారు. చెల్లింపులు ఎప్పుడూ అధికారిక పోర్టల్స్ లేదా చలాన్ల ద్వారానే జరుగుతాయని తెలిపారు. ఇలాంటి అనుమానాస్పద కాల్స్ వస్తే వెంటనే 1930 నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.

# జూన్ 2 నుంచి పాఠశాలల్లో అల్పాహారం

**మొదటిపేజీ తరువాయి**



పాఠశాలల, కళాశాలల విద్యార్థులకు అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సైకిళ్లను గురువారం ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందని, ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల (ఎస్ఈఈఈపీసీ) సర్వేలో కూడా ఇది స్పష్టమైందని తెలిపారు. అర్ధాకలితో బడికి వెళ్లే విద్యార్థి చదువుపై ఏకాగ్రత చూపలేడనేది దృష్టిలో పెట్టుకుని రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లోని 20 లక్షల మంది విద్యార్థులకు జూన్ 2 నుంచి అల్పాహార పథకం ప్రారంభించనున్నట్టు ప్రకటించారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఉచితంగా మధ్యాహ్న భోజనం అందించనున్నట్లు తెలిపారు. విద్య కోసం రాష్ట్ర ప్రభుత్వం వేల కోట్లు ఖర్చు పెడుతున్నదని, ఇది వృధా కాకూడదని ఆయన అన్నారు. రాష్ట్రంలో పుట్టిన ప్రతీ బిడ్డ తాను ఎంతవరకు చదువుకుంటే అంతవరకు సౌకర్యాలు కల్పించాలని, అద్భుతమైన మానవ వనరులుగా వారిని తీర్చిదిద్దాలని విద్యాశాఖను చూస్తున్న సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఆర్థిక వసతులు లేక, తల్లిదండ్రులు సహాయం చేయలేక చదువుకోలేకపోయాం అనే బాధ ఏ బిడ్డకూ ఉండొద్దనే ఉద్దేశంతో కార్పొరేట్ వసతులతో కూడిన విద్యను ఉచితంగా అందించాలని అంతర్జాతీయ విద్యా ప్రమాణాలతో 100 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం ప్రారంభించామని తెలిపారు. ఇంగ్లీష్ మీడియంలో బోధన, క్రీడా సౌకర్యాలు, డిజిటల్ బోధన, టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ అక్కడే ఉండేలా క్వార్టర్లు సైతం నిర్మిస్తున్నామని, అన్ని వర్గాల విద్యార్థులు ఒకేచోట చదువుకునేలా, ఒక వసుదైక కుటుంబ భావన కలిగేలా వీటిని నిర్మిస్తున్నామని వివరించారు. అలాగే వచ్చే విద్యా సంవత్సరం నుంచి సెమీ రెసిడెన్షియల్ విధానంలో ప్రతి నియోజకవర్గంలో ఒక తెలంగాణ పబ్లిక్ స్కూల్ ప్రారంభిస్తున్నామని ఆయన ప్రకటించారు. కూలినాలి చేసుకునే తల్లిదండ్రులు గ్రామానికి వచ్చే ప్రైవేటు పాఠశాల బస్సులో తమ పిల్లలను పంపేందుకు ఆర్థికంగా భారానికి గురవుతున్నారని ప్రభుత్వం గుర్తించి వారికి చేయూతనిచ్చేందుకు తెలంగాణ పబ్లిక్ స్కూల్స్‌ను అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు చెప్పారు. ఈ స్కూల్స్ వాహనాలు ఉదయాన్నే గ్రామాల నుంచి విద్యార్థులను తీసుకొస్తాయని, పాఠశాలకు రాగానే అల్పాహారం, వారంలో మూడు రోజులపాటు పాలు, మూడు రోజుల పాటు రాగి జావ వంటి పోషక పదార్థాలు అందిస్తామని చెప్పారు. మధ్యాహ్న భోజనం, విద్యాబుద్ధులు నేర్పడం, పాఠశాల ముగిసిన తర్వాత విద్యార్థులను వారి ఇళ్ల వద్ద ఉచిత బస్సులో దింపనున్నట్లు తెలిపారు. ఈ స్కూల్స్‌లో క్రీడా, కంప్యూటర్, డిజిటల్ ఎడ్యుకేషన్ వంటి ఆధునిక సౌకర్యాలను కూడా అందుబాటులోకి తీసుకొస్తున్నామన్నారు. విద్యార్థులను ప్రోత్సహించే ఉద్దేశంతో తనకు తెలిసిన మిత్రులతో మాట్లాడి అమ్మ ఫౌండేషన్ ద్వారా బోనకల్లు, ఎర్రుపాలెం మండలాల్లో ఉచితంగా సైకిళ్ల పంపిణీ చేపట్టినట్టు భట్టి విక్రమార్క తెలిపారు.

**విద్య కోసం 13.5 శాతం నిధులు : ఎర్రుపాలెంలో డిప్యూటీ సీఎం**

విద్యార్థుల భవిష్యత్తు, వారి ఎదుగుదలే రాష్ట్ర సంపూర్ణ ఎదుగుదలగా భావించి బడ్జెట్‌లో విద్యా శాఖకు 13.5 శాతం నిధులు కేటాయించి ప్రజా ప్రభుత్వం ముందుకు పోతున్నదని డిప్యూటీ సీఎం భట్టి అన్నారు. ఎర్రుపాలెంలో అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, ఇంటర్ విద్యార్థులకు సైకిళ్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం పదేళ్లపాటు విద్యార్థుల డైట్, కాస్మెటిక్ చార్జీలు పెంచలేదని, ప్రజా ప్రభుత్వం రాగానే ఆర్థిక భారం అయినప్పటికీ డైట్ చార్జీలను 40 శాతం, కాస్మెటిక్ చార్జీలను 200 శాతం పెంచామని తెలిపారు. మన సహజ వనరులు, మన మానవ వనరులను వజ్రాలుగా తీర్చిదిద్దేందుకు ఎన్ని నిధులైనా ఖర్చు చేసేందుకు ప్రభుత్వం వెనుకాడబోదన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని రాష్ట్రాన్ని ఉన్నత స్థితిలో నిలపాలని కోరారు. విద్యార్థుల సమయం విలువైనదని, దాన్ని ఆదా చేయడంతోపాటు, వారికి శ్రమ ఉండకూడదన్న ఉద్దేశంతో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు అమ్మ ఫౌండేషన్ ద్వారా ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేస్తున్నట్టు భట్టి తెలిపారు.

## జీవన్‌రెడ్డిని అన్ని విధాలా ఆదరించాం

**మొదటిపేజీ తరువాయి**

మీడియాతో ఆయన మాట్లాడారు. ప్రజలు ఎన్నుకున్న నేత సీఎం రేవంత్‌రెడ్డి అని వ్యాఖ్యానించారు. రేవంత్‌రెడ్డి పోవాలి.. మార్పు రావాలి అనడానికి జీవన్ రెడ్డి ఎవరు అని ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో జరిగిన అవినీతి గురించి అనేకసార్లు జీవన్ రెడ్డి విమర్శించారని మహేశ్ కుమార్ గౌడ్ ప్రస్తావించారు. వాటిని మరచి ఇవాళ కేసీఆర్‌ను పొగుడుతూ మాట్లాడడం సరికాదన్నారు. ఆయనకు ఇష్టం లేకపోతే చేసేదేమీ లేదని, కానీ విమర్శలకు కూడా ఓ హద్దు ఉండాలని అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై వస్తున్న ఆరోపణలపై మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. పొంగులేటి అవినీతిపై ఆధారాలు ఉంటే చర్చకు రావాలని ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. ఆధారాలు చూపిస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఆధారాలు ఉంటే పట్టుకొని గాంధీ భవన్‌లో చర్చకు రావాలని సవాల్ విసిరారు. బట్ట కాల్చి మీద వేస్తామంటే కుదరదని హెచ్చరించారు. కేసీఆర్ హయాంలోని పదేళ్లలో అప్పటి మంత్రులు చాలా దోచుకున్నారని ఆరోపించారు. జేబులు నింపుకొని ఈరోజు తమ మంత్రులపై విమర్శలు చేస్తారా అని ఆగ్రహించారు. ఆనాటి దోపిడీ గురించి కేసీఆర్ కూతురు కవితే చెబుతోందన్నారు. కేసీఆర్ హయాంలో నాసిరకం ప్రాజెక్టులు కట్టి డబ్బులు దోచుకున్నారని మహేశ్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు.

## సమగ్ర ట్రామా కేర్ పాలసీ ప్రారంభం

**హైదరాబాద్, ఏప్రిల్ 9:**

రోడ్డు ప్రమాదాలు, ఇతర అత్యవసర పరిస్థితుల్లో బాధితులను తక్షణమే హాస్పిటల్స్‌కు తరలించి వారి ప్రాణాలు కాపాడేలా ప్రభుత్వం సమగ్ర ట్రామా కేర్ పాలసీని ప్రారంభించిందని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా జాతీయ, రాష్ట్ర రహదారుల వెంబడి అవసరమైన అన్ని వసతులతో 109 ట్రామా కేర్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కొండాపూర్‌లో వంద పడకల క్రిటికల్ కేర్ బ్లాక్ నిర్మాణానికి ఎమ్మెల్యే అరికపూడి గాంధీతో కలిసి గురువారం శంకుస్థాపన చేసి అనంతరం విలేకరులతో మాట్లాడారు. రోడ్డు ప్రమాదం, ఇతర అత్యవసర పరిస్థితి ఏర్పడిన పది నిమిషాల లోపలే ఘటనా స్థలానికి చేరుకునేలా ఎమర్జెన్సీ రెస్పాన్స్ వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని, ఇందులో భాగంగా 108అంబులెన్స్‌ల సంఖ్య పెంచుతున్నామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 31 క్రిటికల్ కేర్ బ్లాకులు ఏర్పాటు చేస్తున్నామని, నిజామాబాద్, నల్గొండ, కరీంనగర్, మహబూబాబాద్, జగిత్యాల్, సంగారెడ్డి, నారాయణపేట్, ఆదిలాబాద్‌లో క్రిటికల్ కేర్ బ్లాకులను ఇప్పటికే ప్రారంభించామని అన్నారు. మరో 21 సీసీబీల నిర్మాణం కొనసాగుతోందని, వీటన్నిటినీ ఈ ఏడాది చివరికి అందుబాటులోకి తీసుకొస్తామని వెల్లడించారు. కొండాపూర్‌లో రూ.41 కోట్లతో వంద బెడ్ల క్రిటికల్ కేర్ బ్లాక్ నిర్మాణానికి ఈరోజు శంకుస్థాపన చేశామని, వీలైనంత వేగంగా నిర్మాణం పూర్తి చేసి అత్యాధునిక వసతులతో వైద్య సేవలు అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఐటీ కారిడార్‌లో సెడంటరీ లైఫ్ స్టైల్ కారణంగా అనారోగ్య సమస్యలు పెరుగుతున్నాయన్నారు. కొండాపూర్ ఏరియా హాస్పిటల్‌లో ఇక్కడి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని, భవిష్యత్తులో మరిన్ని అత్యాధునిక వైద్య సేవలను అందుబాటులోకి తీసుకొస్తామని, ఇక్కడ నివసించే ప్రజలకు ఈ క్రిటికల్ కేర్ సేవలు ఎంతగానో ఉపయోగపడతాయని మంత్రి దామోదర్ తెలిపారు.

**చంచల్‌గూడ జైలులో మూడు రోజుల వైద్య శిబిరం**

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో చంచల్‌గూడ జైలులో మూడు రోజులపాటు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో ఖైదీలకు హెచ్ఐవీ, టీబీ, ఇతర ఆరోగ్య పరీక్షలు చేసేందుకు ఆరోగ్య శాఖ ఏర్పాట్లు చేసింది. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి పౌరునికీ మెరుగైన వైద్య సేవలు అందించి, వారి ఆరోగ్య సంరక్షణే లక్ష్యంగా పనిచేస్తున్నామని తె□లిపారు. ఆరోగ్య వారోత్సవాల్లో భాగంగా రాష్ట్రవ్యాపంగా హెచ్ఐవీపై అవగాహన కార్యక్రమాలు, స్క్రీనింగ్ క్యాంపులు గురువారం ఏర్పాటు చేశామన్నారు. జైళ్లలో ఉన్న ఖైదీల ఆరోగ్యాన్ని కాపాడే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా జైళ్లలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేశామని, ఇకపై ప్రతీ మూడు నెలలకొకసారి జైళ్లలో స్పెషలిస్ట్ డాక్టర్లు, అవసరమైన డయాగ్నసిస్ సర్వీసులతో కూడిన హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఆరోగ్యశాఖ, జైళ్ల శాఖ సమన్వయంతో పని చేస్తూ ఖైదీలకు ఆరోగ్య సేవలు అందిస్తున్నాయన్నారు. తెలంగాణ జైళ్లను ఆశ్రమాల తరహాలో నిర్వహిస్తున్న జైళ్ల శాఖ అధికారులకు మంత్రి అభినందనలు తెలిపారు.

## రెచ్చిపోతున్న కబ్జారాయుళ్లు

- పాఠశాల ప్రహరీ, గదులు కూల్చడం దుర్మార్గం
- చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ఎంపీ రఘునందన్ వినతి

**సంగారెడ్డి, ఏప్రిల్ 9:**



కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో ప్రభుత్వ భూములను ఇష్టారాజ్యంగా కబ్జాలు చేస్తున్నారని బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఆరోపించారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో కూడా ప్రభుత్వ భూములను కబ్జా చేశారని విమర్శించారు. వారి కబ్జాలపై విమర్శలు చేసిన కాంగ్రెస్ నేతలు ఇప్పుడు తామే కబ్జాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. గురువారం పటాన్‌చెరు పట్టణ కేంద్రంలో జాతీయ రహదారి విస్తరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ మీడియాతో మాట్లాడారు. సర్వే నం. 428లో 2 ఎకరాల 18 గుంటల స్థలాన్ని కబ్జా చేసేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ప్రజాసంక్షేమాన్ని ద ష్టిలో పెట్టుకుని మాత్రమే జాతీయ రహదారుల విస్తరణకు కేంద్ర ప్రభుత్వం పనిచేస్తోందని, కబ్జాదారులకు, జాతీయ రహదారి విస్తరణ పనులకు సంబంధం లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాల ప్రహరీ బయటనే జాతీయ రహదారి విస్తరణ చేయాల్సి ఉండగా తరగతి గదులను రాత్రికి రాత్రి కూల్చివేయడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు స్పందించి పాఠశాల గదుల పాఠశాల కూల్చివేతలను అధికారులు సీరియస్‌గా తీసుకుని బాధ్యులపై క్రిమినల్ కేసులు పెట్టాలని ఎంపీ రఘునందన్ రావు డిమాండ్ చేశారు.

## ఇంటర్ ఫలితాల ప్రకటనపై దుష్ప్రచారం

**హైదరాబాద్, ఏప్రిల్ 9:**

తెలంగాణ ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాలు ఆలస్యం అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయని సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. దీంతో విద్యార్థులు, తల్లిదండ్రులు అయోమయంలో పడ్డారు. ఈ ప్రచారాన్ని తెలంగాణ విద్యా శాఖ ఖండించింది. ఈ ప్రచారం అసత్యం.. అందులో ఎలాంటి వాస్తవం లేదని తెలిపింది. ఇంటర్ ఫలితాల ప్రకటన షెడ్యూల్ ప్రకారమే ఉంటుందని విద్యాశాఖ స్పష్టం చేసింది. గతంలో ఇంటర్ ఫలితాలు ఏప్రిల్ మొదటి వారంలో విడుదల కాలేదన్న విషయాన్ని గుర్తు చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ఫ్యాక్ట్ చెక్ విభాగం ఒక పోస్ట్ పెట్టింది. గతంలో ఇంటర్ ఫలితాలు విడుదలైన తేదీలు.. 2014లో మే 3, 2015లో ఏప్రిల్ 22, 2016లో ఏప్రిల్ 22, 2017లో ఏప్రిల్ 16, 2018లో ఏప్రిల్ 13, 2019లో ఏప్రిల్ 18, 2020లో జూన్ 18 (కోవిడ్ కారణంగా అందరినీ పాస్ చేయటం జరిగింది), 2021లో జూన్ 28 (కోవిడ్ కారణంగా), 2022లో జూన్ 28, 2023లో మే 9, 2024లో ఏప్రిల్ 24, 2025లో ఏప్రిల్ 22న ప్రకటించారని తెలిపింది. ఇక జవాబు పత్రాల మూల్యాంకనం, ఇతర అంశాలనుబట్టి ఫలితాల విడుదల అయ్యే తేదీలు ఏటా మారుతుంటాయని విద్యాశాఖ తెలిపింది.

# రాష్ట్రం కోసం కేసీఆర్‌తో కలిసి పనిచేస్తా

- నష్టపోయిన ప్రతి రైతునూ ఆదుకున్నారు
- తెలంగాణ ఏర్పాటు కేసీఆర్ వల్లనే సాకారమైంది
- మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు
- త్వరలో బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు ప్రకటన

**జగిత్యాల, ఏప్రిల్ 9:**



తాను బీఆర్ఎస్‌లో చేరాలని నిర్ణయించుకున్నట్లు సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తెలిపారు. జగిత్యాల వచ్చిన బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. జీవన్ రెడ్డి ఇంటికి వచ్చి ఆయనను బీఆర్ఎస్‌లోకి కేసీఆర్ తరపున ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారిద్దరి భేటీ అనంతరం జీవన్‌రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు. తన శేష జీవితంలో కేసీఆర్‌తో పనిచేసే అవకాశం వచ్చిందని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్‌తో కలిసి పనిచేస్తే రాష్ట్ర భవిష్యత్తుకు పాటుపడవచ్చన్నారు. 27 నెలలుగా కాంగ్రెస్ పార్టీలో చాలా క్షోభ అనుభవించానని, కాంగ్రెస్‌కు రాజీనామా చేసినప్పుడు భావోద్వేగానికి గురయ్యానని చెప్పారు. బీఆరఎస్ కంటే మెరుగైన పాలన అందిస్తారని కాంగ్రెస్‌కు ప్రజలు ఓటేశారు.. కానీ రెండేళ్ల పాలనలో రాష్ట్రం తిరోగమన దిశలో నడిచిందని విమర్శించారు. 2014లోనే కేసీఆర్ నాయకత్వంలో పనిచేసే అవకాశం వచ్చినప్పటికీ కాంగ్రెస్‌లోనే కొనసాగానన్నారు. రాష్ట్ర అవసరాల కోసం ఇప్పుడు బీఆరఎస్‌తో కలిసి పనిచేస్తానని జీవన్‌రెడ్డి తెలిపారు. కేసీఆర్ సూచన మేరకు పార్టీలోకి ఆహ్వానించేందుకు కేటీఆర్ తన ఇంటికి వచ్చారన్నారు. ప్రజాభిప్రాయం మేరకే బీఆరఎస్‌లో చేరుతానని చెప్పారు. తనను పార్టీలోకి ఆహ్వానించినందుకు కేసీఆర్, కేటీఆర్‌లకు హృదయపూర్వక ధన్యవాదాలు చెబుతున్నానన్నారు. ఎన్ని ప్రభుత్వాలనో చూశాను.. కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం తిరోగమన దిశలో ఉందని వ్యాఖ్యానించారు. రెండు రోజుల్లో కేసీఆర్‌ను జీవన్‌రెడ్డి కలుస్తానన్నారని ఈ సందర్భంగా కేటీఆర్ తెలిపారు.

**రేవంత్ రెడ్డి పాలనపై తీవ్ర విమర్శలు**

రేవంత్ రెడ్డి పాలనకంటే కేసీఆర్ పాలన బాగుందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను త్వరలోనే బీఆర్ఎస్‌లో చేరబోతున్నట్లు స్పష్టం చేశారు. గురువారం కేటీఆర్ రాకముందు మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయలేకపోతోందని, ఉద్యోగులు, నిరుద్యోగులను నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. ప్రజలు ఆశించిన పాలన రాలేదని వ్యాఖ్యానించారు. జాతీయ స్థాయిలో బీజేపీ బెటర్ అని, రాష్ట్రస్థాయిలో కేసీఆర్ మెరుగైన నాయకుడని అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కేసీఆర్ వల్లే సాధ్యమైందని గుర్తు చేశారు. జీవన్ రెడ్డి వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. 1984లో కాంగ్రెస్‌లో చేరిన జీవన్‌రెడ్డి 43 ఏళ్లుగా ఉత్తర తెలంగాణలోనే కీలకమైన నాయకుడిగా గుర్తింపు పొందారు. ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన జీవన్‌రెడ్డి మూడుసార్లు రాష్ట్ర మంత్రిగా పనిచేశారు. 2014లో తెలంగాణ అవతరించిన తర్వాత ఉత్తర తెలంగాణ జిల్లాల నుంచి కాంగ్రెస్‌కు చెందిన ఏకైక ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించారు. 2018లో ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమి పాలైన జీవన్‌రెడ్డి 2019లో పట్టభద్రుల నియోజకవర్గం నుంచి ఎమ్మెల్సీగా గెలిచి శాసనమండలిలో ఏకైక కాంగ్రెస్ సభ్యుడిగా కొనసాగారు. జగిత్యాల నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలిచిన డాక్టర్ సంజయ్‌కుమార్‌ను సీఎం రేవంత్‌రెడ్డి పార్టీలో చేర్చుకోవడంతో జీవన్‌రెడ్డి తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. జీవన్‌రెడ్డి వర్గానికి ప్రాధాన్యత తగ్గడం, నామినేటెడ్ పదవుల కోసం ప్రతిపాదించిన వారికి పదవులను ఇవ్వకుండా ఎమ్మెల్యే సూచించిన వ్యక్తులకు ఇవ్వడం, ప్రధాన అనుచరుల్లో ఒకరు దారుణ హత్యకు గురికావడంతో జీవన్‌రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో జగిత్యాల, రాయికల్ పట్టణాల్లో తన వర్గానికి చెందిన వారిని పక్కన పెట్టడంతో తీవ్ర ఆవేదనకు లోనైన జీవన్‌రెడ్డి గత నెల 25న కార్యకర్తలు, నాయకుల సమక్షంలో కాంగ్రెస్‌కు రాజీనామా చేశారు.

# నిబద్ధత కలిగిన నేత జీవన్‌రెడ్డి

- కేసీఆర్-జీవన్‌ల అనుబంధం ఈనాటిది కాదు
- సీఎం రేవంత్, ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు
- కేసీఆర్ మళ్లీ సీఎంగా రావాలంటున్న ప్రజలు
- జగిత్యాల వెళ్లి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించిన కేటీఆర్

**జగిత్యాల, ఏప్రిల్ 9 :**

రాష్ట్రంలో రైతులు, పేదలు సంతోషంగా జీవించాలంటే కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రిగా రావాలి అని ప్రజలు కోరుకుంటున్నట్లు బీఆరఎస్ వర్కింగ్□ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. సీనియర్ నేత, కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డిని బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించేందుకు కేటీఆర్ జగిత్యాలలోని అయన నివాసానికి గురువారం వెళ్లారు. అంతకుముందు జగిత్యాల శివారులో బీఆరఎస్ శ్రేణులు కేటీఆర్‌కు స్వాగతం పలికాయి. అక్కడినుంచి బైక్ ర్యాలీతో జీవన్ రెడ్డి నివాసానికి చేరుకున్నారు. కేటీఆర్ రాకతో జీవన్ రెడ్డి నివాసంతోపాటు జగిత్యాల పట్టణం గులాబీమయంగా మారింది. పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులతో కలిసి జీవన్ రెడ్డిని కలుసుకుని అధినేత కేసీఆర్ తరపున అధికారికంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ తమ ఆహ్వానానికి జీవన్‌రెడ్డి సానుకూలంగా స్పందించారన్నారు. కేసీఆర్‌తో తనకు వ్యక్తిగత అనుబంధం ఉంది.. మీరు అందరూ వచ్చి ఆహ్వానించడం సంతోషంగా ఉంది.. త్వరలో కేసీఆర్‌ని కలిసి రెండుమూడు రోజుల్లో నా నిర్ణయం ప్రకటిస్తాను అని జీవన్‌రెడ్డి తెలిపినట్లు వెల్లడించారు. తెలంగాణ అభివృద్ధి పథంలో ముందుకు సాగాలంటే అనుభవజ్ఞులైన నాయకుల అవసరం ఉందని, అందుకే జీవన్ రెడ్డి సహకారం కోరుతున్నామని తెలిపారు. నాలుగు దశాబ్దాలకు పైగా కాంగ్రెస్‌లో సేవలందించిన నిబద్ధత కలిగిన, నిజాయతీపరుడైన నాయకుడని కొనియాడారు. 2014లో కూడా కేసీఆర్ ఆయనను బీఆరఎస్‌లోకి ఆహ్వానించిన విషయాన్ని గుర్తు చేశారు. అప్పట్లో కాంగ్రెస్‌పై ఉన్న నిబద్ధతతో వారు అందులోనే కొనసాగారని చెప్పారు. కేసీఆర్‌జీవన్ రెడ్డి మధ్య నాలుగు దశాబ్దాలకుపైగా ఉన్న వ్యక్తిగత అనుబంధం, పరస్పర గౌరవం రాజకీయాలకు అతీతమని కేటీఆర్ వివరించారు. ఎలాంటి సంకోచం లేకుండా పార్టీ ప్రయోజనాలే ముఖ్యమని జీవన్ రెడ్డిని పార్టీలోకి ఆహ్వానించేందుకు ముందుకొచ్చిన జగిత్యాల జిల్లా నాయకత్వానికి కేటీఆర్ కృతజ్ఞతలు తెలిపారు. జీవన్ రెడ్డి చేరిక కచ్చితంగా బీఆరఎస్‌కు అద్భుతమైన బలాన్ని చేకూరుస్తుందని చెప్పిన స్థానిక నాయకులు, జీవన్ రెడ్డిని ఆహ్వానించేందుకు వారు చేసిన కృషిని అభినందించారు. రెండు సందర్భాల్లో నా కండ్ల ముందు జరిగినయ్ గుర్తొస్తున్నాయన్నారు. 2014 జూన్ 2న కేసీఆర్ ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత జిల్లాల్లో వారి మొట్ట మొదటి అధికారిక ప్రకటన ఉమ్మడి కరీంనగర్ జిల్లాతోనే మొదలైంది. జీవన్ రెడ్డి జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న సీనియర్ నాయకుడు, ప్రతిపక్షానికి సంబంధించిన ఎమ్మెల్యే.. ఆరోజు కేసీఆర్ స్వయంగా ముందు జీవన్ రెడ్డికి మైక్ ఇవ్వండి అని చెప్పి వారికి మైక్ అందిస్తే నేరుగా అభినందనలు చెప్పి బోర్నపల్లి గ్రామానికి ఒక బ్రిడ్జి కావాలని ఒక్క మాట అడిగారు. అప్పుడే మేం కొత్తగా మంత్రులైనం. కేసీఆర్ ఎట్లా స్పందిస్తరు చూస్తా ఉన్నం. సాధారణంగా చూస్తాం.. పరిశీలిస్తాం అని చెప్పొచ్చు.. కానీ జీవన్ రెడ్డిపై ఉన్న గౌరవం, ప్రేమ ఎట్టాంటిదంటే కేసీఆర్ రూ.70 కోట్లతో కరీంనగర్ జిల్లాలోనే మొట్టమొదటి బ్రిడ్జిని మంజూరు చేశారని కేటీఆర్ తన అనుభవాన్ని వెల్లడించారు. అసెంబ్లీలో ఎప్పుడూ ప్రజా సమస్యల గురించి ముఖ్యంగా రైతుల తరపున చాలా గట్టిగా మాట్లాడే నాయకుడని కొనియాడారు. జగిత్యాల జిల్లాలో నిజాం షుగర్స్ చాలా ముఖ్యమైనదని.. దాన్ని ఖచ్చితంగా తెరిపించాల్సిందేనని విద్యాసాగర్ రావు, జీవన్ రెడ్డిలు కొట్లాడేవారు. షుగర్ ఫ్యాక్టరీని ఖచ్చితంగా తెరిపించాల్సిందే.. మేం కూడా మాటిస్తున్నాం. కానీ పక్కనే ఉన్న మహారాష్ట్రలో సహకార వ్యవస్థలో అక్కడి షుగర్ మిల్లులు చాలా బ్రహ్మాండంగా నడుస్తున్నయ్. టెస్కాబ్ చైర్మన్, మాజీ అధ్యక్షుడు రవీందర్ రావు కూడా ఇక్కడే ఉన్నరు. అట్లా కో ఆపరేటివ్ వ్యవస్థను బాగు చేస్తే బాగుంటది జీవన్ రెడ్డి గారూ.. ఒకవేళ మీకు కావాలనుకుంటే ప్రభుత్వం నుంచి రూ.250 నుంచి రూ.300 కోట్లు పెట్టేందుకు కూడా మేం సిద్ధంగా ఉన్నామని.. అవసరమైత మీరే దానికి చైర్మన్‌గా ఉండండి అని కేసీఆర్ ఎలాంటి భేషజానికి పోకుండా శాసనసభలో జీవన్ రెడ్డికి ఓపెన్‌గా చెప్పారని కేటీఆర్ గుర్తు చేశారు.

**కాంగ్రెస్ ప్రభుత్వం, రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు**

కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. రెండున్నరేళ్లుగా పూర్తిగా వైఫల్య పాలనను కొనసాగిస్తోందని, ప్రజల దృష్టి మళ్లించేందుకు డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నదని కేటీఆర్ ఆరోపించారు. రైతు బంధు పథకాన్ని అమలు చేయకుండా రూ.27 వేల కోట్ల బకాయిలు పెడుతూ మరోవైపు రుణ మాఫీ పేరుతో ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని విమర్శించారు. రైతుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందన్నారు. ముఖ్యమంత్రి తన స్థాయి మరిచి మాట్లాడుతున్నారన్నారు. యువతకు రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి అమలు చేయకుండా యువతను మోసం చేశారన్నారు. నిరుద్యోగ యువతలో నిరాశ, ఆగ్రహం పెరుగుతోందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఆరు గ్యారెంటీలలో ఒక్కటీ పూర్తిస్థాయిలో అమలు కాలేదని అన్నారు. ఆర్థిక పరిస్థితి తెలుసుకొని హామీలు ఇచ్చామని చెప్పి ఇప్పుడు వెనక్కి తగ్గడం ప్రజలను మోసం చేయడమేనన్నారు. కాంగ్రెస్ పార్టీ లోపలే అసంతృప్తి పెరుగుతోందని, ఆ పార్టీ కార్యకర్తలే బీఆరఎస్ ప్రభుత్వం తిరిగి రావాలని కోరుకుంటున్నారని చెప్పారు. కాంగ్రెస్ నాయకత్వం తమ సీనియర్ నేతలను అవమానిస్తూ వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తోందని విమర్శించారు. రేవంత్ రెడ్డి అధికారం మత్తులో అహంకారంగా వ్యవహరిస్తున్నారని, ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందన్నారు. బీఆరఎస్ పార్టీ మళ్లీ ప్రజల ఆశీస్సులతో అధికారంలోకి వస్తుందనే విశ్వాసం వ్యక్తం చేశారు.

# ఆరేళ్లుగా పది రూపాయలే!!

- వాటి కోసం కూడా సంవత్సరాలుగా పడిగాపులు
- కాంట్రాక్టర్లకు కాసులు.. మాస్టార్లకు కన్నీళ్లు
- పదవతరగతి స్పాట్ వాల్యుయేషన్ డబ్బుల చెల్లింపులో సర్కారు జాప్యం
- పెండింగ్‌లో పది లక్షల పేపర్ల మూల్యాంకన డబ్బులు
- రాష్ట్రవ్యాప్తంగా గళమెత్తుతున్న ఉపాధ్యాయ లోకం
- ప్రతి ఏటా నిరసనలు జరుగుతున్నా పట్టించుకోరా?

**హైదరాబాద్ :**




ఆరేళ్లుగా పది రూపాయల పారితోషికం.. అది కూడా ఏడాది దాటితే గానీ చేతికి అందని పరిస్థితి! పదవ తరగతి స్పాట్ వాల్యుయేషన్ డబ్బుల చెల్లింపులో ప్రభుత్వం చేస్తున్న జాప్యంపై ఉపాధ్యాయ లోకం ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. ప్రతి ఏటా నిరసనలు జరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తెలంగాణ వ్యాప్తంగా పదవ తరగతి పరీక్షా పేపర్లు దిద్దిన ప్రతి స్పాట్ సెంటర్‌లోనూ ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. గత రెండేళ్లుగా ప్రతి సంవత్సరం ఉపాధ్యాయులు ఇలా నిరసన తెలపడం ఒక పరిపాటిగా మారింది. ఒక్కో పేపర్ దిద్దితే వచ్చే స్వల్ప మొత్తమైన పది రూపాయల కోసం ఏడాది పొడవునా వేచి చూడాలా అనే వేదన ఉపాధ్యాయుల్లో కనిపిస్తోంది. ఒకప్పుడు స్పాట్ వాల్యుయేషన్ జరిగే చోటే నగదు చెల్లింపులు జరిగేవని, కానీ ఇప్పుడు ఆ సంప్రదాయాన్ని మార్చి ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**చెల్లింపుల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం**

రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి సంవత్సరం పదవ తరగతి పరీక్షలు పూర్తి కాగానే, ఆయా జవాబు పత్రాలను ఒక్కో జిల్లా నుండి వేర్వేరు జిల్లాలకు తరలిస్తారు. అక్కడ వచ్చిన జవాబు పత్రాల సంఖ్యను బట్టి ఉపాధ్యాయులను మూల్యాంకనానికి ఎంపిక చేస్తారు. ఈ ప్రక్రియలో ప్రతి పేపర్‌కు కేవలం పది రూపాయలు మాత్రమే చెల్లిస్తారు. అలాగే జూనియర్ ఉపాధ్యాయులకు 300 రూపాయలు, సీనియర్ ఉపాధ్యాయులకు 400 రూపాయల చొప్పున డీఏ కేటాయిస్తారు. ఇలా ఒక్కో జిల్లాలో సగటున 10 నుంచి 12 వేల పేపర్ల వాల్యుయేషన్ జరుగుతుంది. మొత్తం మీద లక్షలాది మంది విద్యార్థుల పేపర్లను వేలాది మంది ఉపాధ్యాయులు అత్యంత బాధ్యతతో దిద్దుతుంటారు. అయితే ఇంతటి కీలకమైన విధులను నిర్వర్తిస్తున్న సిబ్బందికి చెల్లింపుల విషయంలో మాత్రం ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తోంది.

**బడ్జెట్ కేటాయింపులోనూ వింత పోకడలే..**

మరోవైపు పేపర్ వాల్యుయేషన్ బడ్జెట్ కేటాయింపుల్లోనూ వింత పోకడలు కనిపిస్తున్నాయి. ఈ మొత్తం ప్రక్రియ కోసం ప్రభుత్వం సుమారు 15 కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయిస్తోంది. ఇందులో సమాచారాన్ని కంప్యూటరీకరణ చేయడం వంటి సాంకేతిక పనులకు దాదాపు 3 కోట్లు కేటాయిస్తారు. ఈ పనులను టెండర్ల ద్వారా కాంట్రాక్ట్ సంస్థలకు అప్పగిస్తారు. విచిత్రమేమిటంటే, టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టు సంస్థలకు సకాలంలో చెల్లింపులు జరుగుతున్నాయని, కానీ వాస్తవంగా పేపర్లు దిద్దే బోధన సిబ్బందికి ఇవ్వాల్సిన డబ్బులు మాత్రం విడుదల చేయడం లేదన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. మొత్తం బడ్జెట్‌లో ఉపాధ్యాయులు, పర్యవేక్షక అధికారులు మరియు ఇతర సిబ్బందికి అందాల్సిన 12 కోట్ల రూపాయలను పెండింగ్‌లో పెట్టడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**ఉపాధ్యాయుల నిరసన బాట**

తమకు రావాల్సిన తక్కువ మొత్తాన్ని కూడా ఏడాది వరకు ఆపి ఉంచడంతో ఉపాధ్యాయులు నిరసన బాట పట్టారు. గత వారం రోజులుగా మహబూబ్ నగర్, నల్గొండ, హైదరాబాద్, మెదక్, కరీంనగర్ తో పాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో లంచ్ బ్రేక్ సమయంలో ఉపాధ్యాయులు నిరసనలు తెలుపుతున్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో కోట్ల రూపాయల కేటాయింపులు జరుగుతుంటే, కేవలం 12 కోట్ల రూపాయల వాల్యుయేషన్ చెల్లింపులను ఎందుకు నిలిపివేస్తున్నారని వారు ప్రశ్నిస్తున్నారు. కరోనా మహమ్మారికి ముందు వరకు ఈ చెల్లింపులు చాలా వేగంగా, వెనువెంటనే జరిగేవని, కానీ కరోనా తర్వాత బడ్జెట్ కేటాయింపులు ఉన్నప్పటికీ చెల్లింపులు జరగడం లేదని వారు వాపోతున్నారు.

ఇంటర్మీడియట్ కు ఆలా టెన్త్ కు ఇలా ఇక్కడ ఇంకో చిత్రం ఏంటంటే బోర్డు అఫ్ ఇంటర్మీడియేట్ నిర్వహించే ఇంటర్ పేపర్ వాల్యూయేషన్ కు మాత్రం 30 రూపాయల చొప్పున ఇస్తున్నారు.టెన్త్ కు మాత్రం 10 రూపాయలు అది రెండేళ్లు చేస్తే ఏడాదికి ఇస్తారు.అక్కడ డిఏ 1000 ఇక్కడ మాత్రం 400 వాళ్లకు మాత్రం చెల్లింపులు సరిగా ఉంటాయి.ఒకే ప్రభుత్వం లో ఒక్కో శాఖకు ఒక్కో న్యాయమా ?కేవలం మమ్మల్ని మాత్రం ఇబ్బంది పెడుతారన్నది ఉపాధ్యాయుల నిరసన వ్యక్తం చేస్తున్నారు .ఒకప్పుడు 6.50 పైసలున్న పేపర్ రేట్ ఎంతో పోరాడితే మూడేళ్ళ క్రితం పది రూపాయలు చేసారు.అ డబ్బులకు కూడా నిరసనలు చేయాల్సి వస్తుందన్నది ఉపాధ్యాయుల వాదన.ఇది ఇలాగె కొనసాగితే వచ్చే ఏట స్పాట్ వాల్యుయేషన్ కి ఉపాధ్యాయులు రాకపోవచ్చు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి బిల్లులు చెల్లించాలని నిరసనల ద్వారా ప్రభుత్వాన్ని ఉపాధ్యాయులు కోరుతున్నారు.

# నమ్మిన సిద్ధాంతాలతో రాజీ పడని మొరార్జీ దేశాయ్

**ఏప్రిల్ 10...మొరార్జీ దేశాయ్ వర్ధంతి**

తాను నమ్మిన సిద్ధాంతాలతో ఏనాడూ రాజీ పడని విలక్షణ వ్యక్తిత్వం దివంగత ప్రధాని మొరార్జీ దేశాయ్ కే సొంతం. మొరార్జీ దేశాయ్ దృష్టిలో నిజాయితీ అనేది ఒక విశ్వాసం తప్ప అవసరం కాదు. ఎట్టి పరిస్థితుల్లో అయినా ఆయన తాను నమ్మిన సిద్ధాంతాలకే కట్టుబడి ఉండేవారు. క్లిష్టమైన సందర్భాల్లో కూడా ఆయన రాజీపడిన దాఖలాలు లేవు. 'జీవితంలో ప్రతి ఒక్కరూ నిజాయితీకి కట్టుబడి నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి ఉండాలన్న ధర్మ సూత్రాన్ని' మొరార్జీ దేశాయ్ ఆచరించి చూపించారు.

ధృఢమైన గంధేయవాదిగా దేశాయ్, ప్రధాన మంత్రి జవహర్ లాల్ నెహ్రూ సోషలిస్టు విధానాలకు వ్యతిరేకంగా సామాజిక సంప్రదాయ వాదిగా, అనుకూల – వ్యాపార, ఉచిత సంస్థ సంస్కరణలకు అనుకూలంగా ఉన్నారు. కాంగ్రెస్ నాయకత్వంలో ఎదిగిన దేశాయ్, అవినీతి వ్యతిరేక అంశాలతో తీవ్ర జాతీయ వాదిగా, ప్రధానమంత్రి నెహ్రూ, అయన మిత్రపక్షాలను విభేదించారు.

1927–28 గోద్రాలో జరిగిన అల్లర్ల సమయంలో హిందువులపై మెతక వైఖరి అవలంభించాననే అపరాధ భావంతో మే1930న అతను గోద్రా డిప్యూటీ కలెక్టరు ఉద్యోగానికి రాజీనామా చేసారు.

వివాదం లేకుండా ప్రజా జీవితంలో నాలుగు దశాబ్దాలు గడిపిన గొప్ప నాయకుడు. ప్రధాని పదవికి రాజీనామా చేసిన తరువాత, ఆయన ఎప్పుడూ క్రియాశీలక రాజకీయాల వైపు తిరిగి చూడలేదు.

మొరార్జీ దేశాయ్ బొంబాయి రాజ్యంలో (ప్రస్తుతం గుజరాత్) బ్లస్టర్ జిల్లాకు చెందిన భదేలీ గ్రామంలో 1896 ఫిబ్రవరి 29 న బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. ముంబైలోని విల్సన్ కళాశాలలో గ్రాడ్యుయేషన్ చేసిన తరువాత ఆయన గుజరాత్ లో సివిల్ సర్వీసులో చేరారు.

మహాత్మాగాంధీ అధ్వర్యంలో జరిగిన భారత స్వాతంత్ర్యోద్యమంలో చేరారు. భారత దేశంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన శాసనోల్లంఘన ఉద్యమంలో పాల్గొన్నారు. స్వాతంత్ర్యోద్యమ కాలంలో అనేక సంవత్సరాల పాటు జైలు శిక్ష అనుభవించారు. తన తెలివైన నాయకత్వ నైపుణ్యాల వల్ల స్వాతంత్ర్య సమర యోధులందరికీ అభిమాని అయ్యారు. గుజరాత్ ప్రాంతంలో భారత జాతీయ కాంగ్రెస్‌కు ముఖ్యమైన నాయకుడయ్యారు .1934, 1937 లలో ప్రాంతీయ ఎన్నికలు జరిగినప్పుడు, ఆయన బొంబాయి ప్రెసిడెన్సీలో వరుసగా రెవెన్యూమంత్రి, హోంమంత్రి బాధ్యతలను చేపట్టారు.1952లో బొంబాయి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఎన్నుకో బడ్డారు. బొంబాయి రాష్ట్రం ద్వి భాషా రాష్ట్రంగా ఉండేది. బొంబాయి రాష్ట్రంలో గుజరాత్, మరాఠీ భాషలు మాట్లాడే ప్రజలు ఉండేవారు.

పార్లమెంటులో ఎనిమిది వార్షిక మరియు రెండు మధ్యంతర బడ్జెట్లను ప్రదర్శిస్తూ మొరార్జీ దేశాయ్ ఒక ప్రత్యేకమైన రికార్డును కలిగి ఉన్నారు. 1964 మరియు 1968 లో ఫిబ్రవరి 29 న రెండు కేంద్ర బడ్జెట్లను సమర్పించిన ఆర్థిక మంత్రిగా ఆయనకు ప్రత్యేకమైన ప్రత్యేకత ఉంది, ఇది అయన పుట్టినరోజు కావడం గమనార్హం.

దేశాయ్ ఇందిరా గాంధీ ప్రభుత్వంలో ఉప ప్రధాన మంత్రిగా సేవల నందించారు. తన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ప్రభుత్వంలో అనేక కీలక పదవులను చేపట్టారు. బొంబాయి రాష్ట్ర ముఖ్యమంత్రి, భారత హోం మంత్రి, ఆర్థిక మంత్రి, ప్రతిపక్ష నేత పదవులతొ పాటు భారతదేశ 2వ ఉపప్రధాని పదవిని కూడా చేపట్టారు.

1977 మార్చి 24వ తేది మొరార్జీ దేశాయి ప్రధానమంత్రి పదవీ బాధ్యతలు స్వీకరించారు. 1979 జూలై 26 వరకు భారత దేశానికి 4వ ప్రధానిగా తన సేవల నందించారు. భారత రాజకీయ చరిత్రలో 81 సంవత్సరాల వయసులో ప్రధాని పదవిలో ఉన్న నేత. అలాగే కాంగ్రెసేతర ప్రధానిగా పదవి చేపట్టి, 1979 లో ప్రధాని పదవి నుంచి తప్పుకున్నారు. రెండున్నర సంవత్సరాలు (మార్చి 1977 నుండి జూలై 1979 వరకు) మాత్రమే ప్రధానిగా ఉన్నారు.

దేశంలో తొలి కాంగ్రెసేతర ప్రభుత్వాన్ని ఏర్పరచిన నేతగా చరిత్రలో మిగిలి పోయారు.

అత్యధిక పౌర పురస్కారాలను అందుకున్న ఏకైక భారతీయుడిగా ఆయన గుర్తింపు పొందారు.

పాకిస్తాన్ సంబంధిత అత్యున్నత పౌర పురస్కారం... నిషానే – ఎ – పాకిస్తాన్ – 1986 లో

గెలుచుకున్న ఏకైక భారతీయుడు. 1991లో భారత రత్న పురస్కారం పొందారు. అలా భారత దేశం, పాకిస్తాన్ దేశాల అత్యున్నత పౌర పురస్కారాలైన భారత రత్న, నిషానే పాకిస్తాన్ లను పొందిన ఏకైక భారతీయుడు మొరార్జీ.

మొరార్జీ దేశాయ్ జనతాపార్టీకి 1980 సార్వత్రిక ఎన్నికలలో సీనియర్ రాజకీయ నాయకుడిగా ప్రచారం చేశారు, కాని ఎన్నికలో పోటీ చేయలేదు. అయన "యూరిన్ థెరపీ"ని అభ్యసించే వారు. 1978లో "మూత్ర చికిత్స" దీర్ఘకాలిక అభ్యాసకుడైన దేశాయ్ డేంరాథర్ తో "60 మినిట్స్" కార్యక్రమంలో మాట్లాడుతూ మూత్రం త్రాగడం వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. వైద్య చికిత్స పొందలేని లక్షల మంది భారతీయులకు మూత్ర చికిత్స అనేది పరిపూర్ణ వైద్య పరిష్కారం అని దేశాయ్ వివరించారు. స్వ మూత్రం తాగడం ద్వారా తన దీర్ఘాయువుని కాగలిగానని చెప్పారు. దీనిని "జీవజలము" అని పిలిచారు.

దేశాయ్ 1896 లో జన్మించారు. పదవీ విరమణ తరువాత అయన ముంబైలో నివసించి సంతోషంగా గడిపి, 1995 లో 99 సంవత్సరాల వయసులో మరణించారు. దేశాయ్ తన 100 వ పుట్టిన రోజుకు కొద్ది నెలల వ్యవధిలో 1995 ఏప్రిల్ 10 న కన్ను మూశారు. అత్యధిక కాలం జీవించిన దివంగత భారత ప్రధానిగా పేరు గడించారు.

పాశ్చాత్య సాంప్రదాయం ప్రకారం పుట్టిన తేదీన జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్న ఆచారం. ప్రతి ఏడూ అలా పాశ్చాత్య సంస్కృతి ప్రభావాన పుట్టిన తేదీన భారత దేశంలోనూ జన్మదినం సందర్భంగా వేడుకలు జరుపుకోవడం సర్వసాధారణం. అయితే భారత దేశ చరిత్రలో సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగి, వివిధ పదవులను అలంకరించి, దాదాపు శత సంవత్సరాలు జీవించిన ఒక గొప్ప నాయకునికి అలాంటి అవకాశం లేకుండా పోయింది. అందుకే ఆ దివంగత గొప్ప నాయకుని జన్మదినం చాలా మందికి గుర్తుండదు. ఆయనే దివంగత భారత ప్రధాని మొరార్జీ దేశాయ్. కారణం ఆయన ఫిబ్రవరి 29వ తేదీన జన్మించడమే. లీపు సంవత్సరము అయితే తప్ప ఆయనది ప్రాతి సంవత్సర జన్మదినం కాకపోవడమే. నాలుగు ఏళ్లకు ఒకసారి మాత్రమే ఫిబ్రవరి 29 రావడం కావడమే. జన్మదిన ప్రత్యేకత లాగే పలు విధ ప్రత్యేకతల సమాహారం మొరార్జీ జీవితం.

మొరార్జీ దేశాయ్ పండిన 99 ఏళ్ళ వయసు వరకు జీవించినా, ఫిబ్రవరి 29 న జన్మించి నందున అయన తన జీవిత కాలంలో కేవలం 24 పుట్టిన రోజులను మాత్రమే చూసి, 25వది రావడానికి కొద్ది రోజుల ముందు కన్ను మూశారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**

# కాళేశ్వరం బ్యారేజీల మరమ్మతులకు సీఎం ఆదేశాలు

- **అత్యవసరంగా మరమ్మతులు వేగవంతం చేయాలని ఆదేశం**
- **అన్ని సంస్థల సమన్వయంతో ప్రత్యేక బృందం ఏర్పాటు**
- **మేడిగడ్డ బ్యారేజిపై సమగ్ర పరిశీలన అవసరం**
- **500 బోరు బావుల తవ్వకాలకు కార్యాచరణ సిద్ధం నాణ్యత ప్రమాణాలతో పనులు, నిధులపై పూర్తి భరోసా?**



**హైదరాబాద్, ఏప్రిల్ 9:**
కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులోని మూడు బ్యారేజీలను మరమ్మతులు చేసి తిరిగి విని యోగంలోకి తీసుకురావాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ సూచనల ప్రకారం పనులను అత్యవసరంగా చేపట్టి వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. ప్రాజెక్టుపై ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించిన సీఎం, మరమ్మ తుల కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించి నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని అధి కారులకు సూచించారు. పనుల్లో ఎటువంటి ఆలస్యం చోటుచేసుకోకుండా అన్ని ఏజెన్సీలను అప్రమత్తం చేసి సమన్వయంతో ముందుకు సాగాలని ఆదేశించారు. సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న పరీక్షలు, నమూనాల సేకరణను వర్షాకాలం ప్రారంభానికి ముందే పూర్తి చేయాలని చెప్పారు. నీటిపారుదల శాఖ, సీడబ్ల్యూపీఆర్ఎస్, నిర్మాణ సంస్థలు, డిజైన్ కన్సల్టెంట్లు కలిసి ప్రత్యేక బృం దాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి దశలో సెంట్రల్ వాటర్ కమిషన్ సభ్యుల భాగ స్వామ్యం ఉండేలా చూడాలని తెలిపారు. మేడిగ డ్డ వద్ద కుంగిపోయిన పిల్లర్ మాత్రమే కాకుండా మొత్తం 1.6 కిలోమీటర్ల బ్యారేజి నిర్మాణాన్ని సమగ్రంగా పరిశీలించాల్సిన అవసరం ఉందని అధికారులు వివరించారు. మేడిగడ్డ పరిసర ప్రాంతాల్లో 500 బోరు బావులు తవ్వేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు. ఇందుకు అవసరమైన యంత్ర సామగ్రిని వెంటనే సమకూర్చి పనులను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. మర మ్మతులకు సంబంధించిన సాంకేతిక డిజైన్లు సిద్ధం చేసి డిసెంబర్ వరకు చేపట్టాల్సిన పనులపై పూర్తి షెడ్యూల్ రూపొందించాలని ఆదేశించారు. ప్రాజెక్టు భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రతి దశలో నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని సీఎం పేర్కొన్నారు. పనుల్లో జాప్యం జరగకుండా పర్యవేక్షణను కట్టు దిట్టం చేయాలని తెలిపారు. నిధుల విషయంలో ఎటువంటి ఇబ్బందులు రానివ్వబోమని, అవస రమైన మేరకు ప్రభుత్వం పూర్తి సహకారం అం దిస్తుందని స్పష్టం చేశారు. మేడిగడ్డ వద్ద బేస్ క్యాంపు ఏర్పాటు చేసి ఇంజినీరింగ్ సిబ్బంది, సాంకేతిక నిపుణులు అక్కడే ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పనులు ప్రారంభ మైన తర్వాత తాను స్వయంగా ప్రాజెక్టు ప్రాం తాన్ని సందర్శించి పురోగతిని పరిశీలిస్తానని తెలిపారు. ఈ ప్రాజెక్టు పునరుద్ధరణతో లక్షల ఎకరాలకు సాగునీరు అందే అవకాశముందని అధికారులు పేర్కొన్నారు. రైతులకు సాగునీటి సరఫరా నిరంతరంగా కొనసాగేందుకు ఈ మరమ్మతులు కీలకమని అభిప్రాయపడ్డారు. సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ కృష్ణారావు, నీటిపారుదల శాఖ ఉన్నతాధికారు లు పాల్గొన్నారు.

# నారీశక్తిని బలోపేతం చేద్దాం

- **మహిళా రిజర్వేషన్ బిల్లుపై ప్రధాని మోదీ పిలుపు**



**న్యూఢిల్లీ:**
మహిళల సాధికారత దేశ పురోగతికి కీలకమ ని పేర్కొంటూ నారీశక్తిని బలోపేతం చేయాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. మహిళ లకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించే నారీశక్తి వందన్ అధినియం (106వ రాజ్యాంగ సవరణ చట్టం2023) అమలుకు చారిత్రక అడుగులు పడనున్నాయని తెలిపారు. ప్రధాని తన అధికారిక వెబ్‌సైట్‌లో చేసిన బ్లాగ్‌లో ఏప్రిల్ 16 నుంచి మూడు రోజుల పాటు ప్రత్యేక పార్ల మెంటు సెషన్ నిర్వహించనున్నట్లు వెల్లడించా రు. ఈ సెషన్ ద్వారా మహిళా రిజర్వేషన్ చట్టాన్ని త్వరితగతిన అమల్లోకి తీసుకురావడం లక్ష్యమని పేర్కొన్నారు. ఈ ప్రక్రియలో ప్రభుత్వం, రాజకీయ పార్టీలు, వ్యక్తులకు అతీతంగా అందరూ సహక రించాలని పిలుపునిచ్చారు.

**మహిళల భాగస్వామ్యంతో సమాజ అభివృద్ధి**

భారత జనాభాలో సగం మంది మహిళలేనని, వారు అందిస్తున్న సేవలు అపారమని ప్రధాని ప్రశంసించారు. సైన్స్, టెక్నాలజీ, స్టార్టప్‌లు, క్రీడలు, సాయుధ దళాలు, కళలు వంటి అనేక రంగాల్లో భారతీయ మహిళలు విశేష విజయాలు సాధిస్తున్నారని చెప్పారు. గత కొన్ని దశాబ్దాల్లో మహిళలకు విద్య, ఆరోగ్యం, ఆర్థిక అవకాశాలు పెరిగినా, రాజకీయాల్లో మాత్రం వారి ప్రాతినిధ్యం తక్కువగానే ఉందని పేర్కొ న్నారు. మహిళలు పాలనలో భాగస్వామ్యం పెంచుకుంటే వారి అనుభవాలు, ఆలోచనలు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తాయని అభిప్రాయపడ్డారు.

**2029 ఎన్నికల నుంచే అమలు లక్ష్యం**

2029లో జరగనున్న లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల నుంచి మహిళా రిజర్వేషన్ అమలు చేయడం తప్పనిసరి అని ప్రధాని పేర్కొన్నారు. ఈ బిల్లును వాయిదా వేయడం అంటే సమానత్వా న్ని ఆలస్యం చేయడమే అవుతుందని తెలిపారు. 2023 సెప్టెంబర్‌లో పార్లమెంటు ఆమోదించిన నారీశక్తి వందన్ చట్టం తన జీవితంలో ప్రత్యేక ఘట్టమని ప్రధాని పేర్కొన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలులోకి వస్తే సమసమా నత్వ భావనకు ఆచరణ రూపం దక్కుతుందని తెలిపారు.

**పండుగల వేళ ప్రత్యేక పార్లమెంటు సమావేశం**

దేశవ్యాప్తంగా పండుగల సీజన్ ప్రారంభమవుతు న్న నేపథ్యంలో ప్రజలకు ప్రధాని శుభాకాంక్షలు తెలిపారు. ఏప్రిల్ 11న మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి, ఏప్రిల్ 14న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి జరగనున్నాయని గుర్తుచే శారు. ఏప్రిల్ 16న ప్రారంభమయ్యే పార్లమెం టు సమావేశం దేశ మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ల దిశగా చారిత్రక నిర్ణయాలకు వేదిక కానుందని ప్రధాని వెల్లడించారు. దేశ అభివృద్ధి కోసం నారీశక్తిని బలోపేతం చేయడం అందరి బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు.

# 2021 సీన్ మళ్లీ రిపీట్- మమత ఓటమి ఖాయం

- **త్వరలో బంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు- పశ్చిమ మేధినీపూర్‌లో జరిగిన బహిరంగ సభలో పాల్గొన్న ప్రధాని నరేంద్ర మోదీ**
- **- భవానీపూర్‌లో బంగాల్ సీఎం మమతా బెనర్జీ ఓడిపోతారని జోస్యం**



పదేళ్ల క్రితం నందిగ్రామ్‌లో వచ్చిన ఫలితమే ఈసారి భవానీపూర్‌లోనూ పునరావృతమవు తుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. అలాగే త్వరలో జరగబోయే ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా అదే సీన్ రిపీట్ అవుతుందన్నారు. 2021లో నందిగ్రామ్‌లో బంగాల్ సీఎం మమతా బెనర్జీపై బీజేపీ నేత సువేందు అధికారి సాధించిన విజ యాన్ని ఈ సందర్భంగా మోదీ ప్రస్తావించారు. బంగాల్ యువతకు టీఎంసీ ప్రభుత్వం చేసిన ద్రోహం వందేళ్లయినా సరే ఆ పార్టీ కడిగేసుకో లేదన్నారు. బంగాల్‌లోని పశ్చిమ మేధినీపూర్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో ఈ మేరకు మోదీ వ్యా ఖ్యానించారు. "బంగాల్‌లో త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నిక లు సాధారణమైనవి కావు. ఈ ఎన్నికలు బంగాల్ వైభవాన్ని పునరుద్ధరించేవి. వికసిత్ బంగాల్‌కు పునాదులను బలోపేతం చేసేవి. ఆ దిశగా సాగేందుకు రాష్ట్ర ప్రజలు వేయాల్సిన మొట్టమొ దటి అడుగు ఈ నిర్దాక్షిణ్య టీఎంసీ ప్రభుత్వానికి గద్దె దించడమే. దేశంలోని అనేక రాష్ట్రాలు అభి వృద్ధి పథంలో పయనిస్తుండగా, టీఎంసీ ప్రభు త్వం మాత్రం బంగాల్‌ను వెనక్కి లాగుతోంది. ఈసారి బంగాల్ ప్రజలు ఎటువంటి ప్రతికూల పరిస్థితులనైనా అధిగమించాలని సంకల్పించా రు. ఈ ఉత్సాహంలోనే బీజేపీ విజయం కనిపి స్తోంది. బంగాల్ యువతకు టీఎంసీ ద్రోహం చేసింది. ఇక్కడ ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు లేవు. ఒకవేళ ఉన్నా వాటిని చొరబాటుదారుల కు కట్టబెట్టారు. ప్రభుత్వ ఉద్యోగాల ఖాళీలను టీఎంసీ మంత్రులే దోచుకుంటున్నారు" అని మోదీ తెలిపారు.

**టీఎంసీని అధికారం నుంచి గద్దె దించండి : ప్రజలకు మోదీ పిలుపు**

ఒకప్పుడు దేశం నలుమూలల నుంచి ప్రజలు ఉపాధి కోసం హల్దియాకు వచ్చేవారని, కానీ నేడు ఇదే ప్రాంతానికి చెందిన యువత అండమా న్‌కు, ఒడిశాకు వలస వెళ్తున్నారని ప్రధాని మోదీ తెలిపారు. ఉద్యోగాల వేటలో బంగాల్ వాసులు ఇతర రాష్ట్రాలకు తరలివెళ్తున్నారని అన్నారు. టీఎంసీ ప్రభుత్వం హయాంలో నిజంగా వృద్ధి చెందిన ఏకైక విషయం ఏమిటంటే చొరబాట్లే నని ఎద్దేవా చేశారు. నకిలీ పత్రాల తయారీకి, పశువుల అక్రమ రవాణాకు టీఎంసీ ఒక వేదికగా మారిందని ఆరోపించారు. బంగాల్‌లో అధికా రంలో ఉన్న మమతా బెనర్జీ ప్రభుత్వం దుష్పరి పాలన చేస్తోందని విమర్శించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో టీఎంసీని అధికారం నుంచి గద్దె దించాలని పిలుపునిచ్చారు.




# ముంబై అంతర్జాతీయ విమానాశ్రయంలో భారీ అగ్నిప్రమాదం..

ముంబై, ఏప్రిల్ 9: ముంబై నగరంలోని ఛత్రప తి శివాజీ మహరాజ్ అంతర్జాతీయ విమానా శ్రయంలో గురువారం టెర్మినల్ 1 బిలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. విమానాశ్రయ టెర్మినల్‌లోని గ్రౌండ్ ఫ్లోర్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో ప్రయాణికులు, సిబ్బంది తీవ్ర ఆందోళనకు గురయ్యారు. వెంటనే అప్రమత్తమైన విమానాశ్రయ సిబ్బంది.. అగ్నిమాకప దళానికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న కొద్దిసేపటికే అగ్నిమాకప సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని చేరుకుని గంటల కొద్ది శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చారు. ముంబై అగ్నిమాపక దళం ముఖ్య అధికారి రవీంద్ర అంబుల్గేకర్ తెలిపిన వివరాల ప్రకారం.. టెర్మినల్ లోపల ఉన్న కేబుల్ ట్రేలు, స్విచ్ బాక్సులలో మంటలు చెలరేగాయి. అం తేకాకుండా, ఈ అగ్నిప్రమాదం టెర్మినల్ గ్రౌండ్ ఫ్లోర్‌కే పరిమితమైనట్లు తెలిసింది. సమాచారం అందిన వెంటనే, ముంబై అగ్ని మాపక దళం మంటలను కంట్రోల్ చేశారు. అయితే, మంటలు చెలరేగడానికి గల అసలు కారణాలు ఇంకా తెలియరాలేదు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు

## 'సీట్లు పెంచకుండా మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలి

- **కేంద్రానికి స్టాలిన్ డిమాండ్**



లోక్‌సభలో సీట్ల సంఖ్యను పెంచడానికి ప్రతి పాదించిన డీలిమిటేషన్ ప్రక్రియను తమిళ నాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తీవ్రంగా ఖండించారు. దీనిని అధికార పునర్‌నిర్మాణం గా అభివర్ణించిన ఆయన, నారీ శక్తి వందన అధినియంపైనా స్పందించారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు కోసం 2011 జనాభా లె క్కల ఆధారంగా డీలిమిటేషన్ జరిగితే, ఉత్తర భారత రాష్ట్రాల సీట్లు దాదాపు రెట్టింపు అవుతాయని ఆరోపించారు. అయితే, అదే సమయంలో లోక్‌సభలో దక్షిణ భారత రాష్ట్రాల వాటా సుమారు 24 శాతంగా ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. లోక్‌స భలో మహిళా రిజర్వేషన్‌కు డీఎంకే వ్యతిరేకం కాదని, అయితే సభలో సీట్లను పెంచకుండా ఈ చట్టాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

జనాభా నియంత్రణలో విజయం సాధించిన రాష్ట్రాలకు శిక్షగా ఈ నియోజకవర్గాల పునర్వి భజన ప్రక్రియను అభివర్ణించారు ముఖ్యమంత్రి స్టాలిన్. "ఈ ప్రక్రియ భారతీయ జనతా పార్టీ ఆధిపత్యం ఉన్న ఉత్తరాది రాష్ట్రాలకు అను కూలంగా మారుస్తుంది. అదే సమయంలో దక్షిణ భారతదేశ గొంతును అణచివేస్తుంది. సీనియర్ నాయకుడు, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య చెప్పినట్లుగా ఇది తటస్థ ప్రక్రియ కాదు. ఇది ఒక పథకం ప్రకారం జరుగుతున్న రాజకీయ పునర్ నిర్మాణం. దీనివల్ల ఉత్తరాది రాష్ట్రాలు దాదాపు రెట్టింపు ప్రయోజనం పొం దనున్నాయి. అయితే, దక్షిణాది వాటా మాత్రం సుమారు 24 శాతం వద్ద నిలిచిపోయింది. జనాభా నియంత్రణలో విజయం సాధించినం దుకు తమిళనాడు, కర్ణాటక, కేరళ, తెలంగాణ వంటి రాష్ట్రాలను ఇది శిక్షించడం తప్ప మరేమీ కాదు. సిద్దరామయ్య, పినరయి విజయన్, రేవంత్ రెడ్డితో సహా దక్షిణాది ముఖ్యమంత్రులు ఇది సమాఖ్యవాదాన్ని వక్రీకరించి, కొన్ని ప్రాం తాల్లో అధికారాన్ని కేంద్రీకరిస్తుందని హెచ్చరిం చారు." అని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ అన్నారు. నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నారీ శక్తి వందన్ అధినియమ్‌కు సవరణ తీసుకు రావడాన్ని స్టాలిన్ ప్రశ్నించారు. ఇది కేవలం ఎన్నికల లబ్ధి కోసం చేస్తున్న రాజకీయ ఎత్తుగడ అని ఆరోపించారు. "ఈ సమయం తీవ్రమైన అనుమానాలను రేకెత్తిస్తోంది. రాష్ట్ర ఎన్నికల మధ్యలో తీవ్ర ప్రభావం చూపే నిర్ణయాన్ని ఎందుకు ముందుకు తీసుకువచ్చారు? 2024 పార్లమెంట్ ఎన్నికలకు ముందు మహిళా ఓట ర్లను ప్రభావితం చేయడానికి గతంలో చేసిన ప్రయత్నాల మాదిరిగానే, ఇప్పుడు కూడా ఇది మరో రాజకీయ ఎత్తుగడని నిస్సందేహంగా చెబుతున్నాను. మహిళలకు 33 శాతం రిజ ర్వేషన్‌ను మేము గట్టిగా సమర్థిస్తున్నాం. దీనికి మేము సంపూర్ణ మద్దతు ఇస్తాం. కానీ సీట్లను పెంచకుండా, బాధ్యతాయుతంగా వ్యవహరిం చిన రాష్ట్రాలను శిక్షించకుండా దీనిని అమలు చేయాలి. మీ ఉద్దేశం నిజాయితీగా ఉంటే దీనిని అమలు చేయడానికి ఏదీ అడ్డురాదు." అని స్టాలిన్ అన్నారు.

## బీర్కూర్ ఎస్సైగా వికే రాములు బాధ్యతలు స్వీకరణ



**బీర్కూర్, రాజముద్ర న్యూస్:** బీర్కూర్ పోలీస్ స్టేషన్‌లో నూతన ఎస్సైగా వికే రాములు గురువారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. విధివిధానాలు పూర్తి చేసిన అనంతరం ఆయన స్టేషన్ స్టాఫ్‌తో సమావేశమై భద్రతా అంశాలు, ప్రజా సేవలపై దృష్టిసారించేలా సూచనలు ఇచ్చారు. బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఎస్సై రాములు మాట్లాడుతూ.. ప్రజల భద్రతే తమకు ప్రాధాన్యమని, నేరాల నియంత్రణ కోసం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. బీర్కూర్ మండలంలోని గ్రామాల్లో శాంతి భద్రతలు బలోపేతం చేసేందుకు ప్రత్యేక పట్రోలింగ్‌తో పాటు అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నట్లు చెప్పారు. "ప్రజలు ఎటువంటి భయాలు లేకుండా పోలీసులను ఆశ్రయించేలా విశ్వాసం పెంపొందించటం మా ధ్యేయం" అని రాములు స్పష్టం చేశారు. ఫిర్యాదులు వచ్చిన వెంటనే స్పందిస్తూ ప్రజలకు న్యాయం అందించేందుకు కట్టుబడి పనిచేస్తానని అన్నారు. ఈ సందర్భంగా స్టేషన్ సిబ్బంది నూతన ఎస్సై రాములకు శుభాకాంక్షలు తెలిపారు. బీర్కూర్ ప్రాంత ప్రజలు ఆయన బాధ్యతలు స్వీకరించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, చట్ట వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందనే నమ్మకాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## ఎలక్ట్రిసిటీ ఆర్టిజన్ ఉద్యోగ కార్మికులకు సీఐటీయూ సంపూర్ణ మద్దతు

- ప్రభుత్వం దిగురకుంటే పోరాటం ఉధృతం
- ఆర్టిజన్ ఉద్యోగ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి
- ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి
- ప్రమోషన్ లు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలి
- సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ డిమాండ్



**వికారాబాద్, రాజముద్ర న్యూస్ :** వికారాబాద్ జిల్లా కేంద్రంలో గురువారం 2వరోజు ఆర్టిజన్ కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపిన సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ మహిపాల్ నాయకులు మాట్లాడుతూ ఆర్టిజన్ కార్మికులు తమ ప్రాణాలకు తెగించి డ్యూటీ లు చేస్తున్నారు. సమ్మె సమస్యల పట్ల విద్యుత్ సంస్థల యాజమాన్యలు నిర్లక్ష్యం వహించడం సరికాదన్నారు. జిఓ 11ప్రకారం కనీస వేతనాలు అమలు చెయ్యాలి. ప్రభుత్వ ఉద్యోగులు గా గుర్తించాలి, ఆర్వాత కలిగిన వారికి కన్వర్షన్ ఇవ్వాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ తో పాటు పెన్షన్ సౌకర్యం కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ డి వై ఎఫ్ ఐ జిల్లా నాయకులు సతీష్ ఎలక్ట్రిసిటీ ఆర్టిజన్ కార్మికులు, జేఏసీ బుచ్చిరెడ్డి, ప్రవీణ్, ప్రసాద్, కుమార్, బాలరాజు, వెంకట్, రాములు, లక్ష్మణ్ నాయకులు పాల్గొన్నారూ.

## వేసవిలో చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం: డీసీపీ రితిరాజ్



**కూకట్ పల్లి, రాజముద్ర న్యూస్:** వేసవి ఎండల నేపథ్యంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు, సైబరాబాద్ పోలీస్ కమీషనర్ రమేష్ రెడ్డి, ఐపీస్ పిలుపు మేరకు బాలానగర్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు కూకట్పల్లి డీసీపీ (DCP) రితిరాజ్, ఐపీస్ పేర్కొన్నారు. బాలానగర్ సీఐ నర్సింహా రాజు ఆధ్వర్యంలో నర్సాపూర్ చౌరస్తా ఆటో స్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన తాగునీటి కేంద్రాన్ని డీసీపీ రితిరాజ్, బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి తోకలసి గురువారం ప్రారంభించారు. సైబరాబాద్ పోలీస్ శాఖ తరపున బాలానగర్ పోలీస్ సిబ్బంది చేపట్టిన ఈ సేవా కార్యక్రమాన్ని డీసీపీ అభినందించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ చలివేంద్రాలతో బాటసారుల దాహార్తి తీరుతుందని.. సేవాదృక్పథంతో పోలీసులు ముందుకు వెళ్లి సమాజంలో ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకంగా నిలవాలని, ప్రజల మన్ననలు పొందాలన్నారు. ప్రజలు ఎండలో తిరుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని డీసీపీ సూచించారు. ఈ కార్యక్రమంలో బాలనగర్ డిఐ సక్రమ్, ఎస్ఐలు సరితా రెడ్డి, హాజీ మియా, వినోద్ కుమార్, పోలీస్ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.



## కేబుల్ టీవీ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించండి

**ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డికి వినతి**



**హైదరాబాద్, రాజముద్ర న్యూస్:** కేబుల్ టీవీ న్యూస్ ఛానల్ లో పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ సదుపాయం కల్పించాలని గురువారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జర్నలిస్టుల పెద్దన్న విరహత్ అలీ ప్రత్యేక చొరవతో తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ కే శ్రీనివాసరెడ్డి ని బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విరహతలన్న కేబుల్ టీవీ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను వారి సాధక బాధలను ప్రెస్ అకాడమీ చైర్మన్ కి వివరించారు. కేబుల్ టీవీ న్యూస్ ఛానల్ జేఏసీ కన్వీనర్లు బి నరసింహ చారి, డా పొదిల వెంకట్, విద్యాసాగర్, పాషా, మహేష్ కుమార్, రంజిత్, భానుప్రసాద్ జర్నలిస్టులు వార్తల సేకరణలో పడుతున్న ఇబ్బందులను ఛానల్ ప్రసారమవుతున్న నెట్వర్క్ ఆపరేటర్ల నుండి వస్తున్న ఆర్థిక ఇబ్బందులను ఆయనకు వివరించారు. రాష్ట్రస్థాయిలో 12 మందికి జిల్లా స్థాయిలో నలుగురికి చొప్పున పాత పద్ధతితోనే విలేకరులకు అక్రిడేషన్స్ ఇవ్వాలని వారు ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డిని కోరారు. ఆయన సానుకూలంగా స్పందించి కేబుల్ టీవీ ఛానల్ జర్నలిస్టుల సమస్యలను నూటికి నూరు శాతం పరిష్కరించడానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారని జెఏసి నాయకులు తెలిపారు.

## మున్సిపల్ కార్యాలయంలో హెచ్ఐవి ఎయిడ్స్ పరీక్షలు



- 152 మందికి పరీక్షలు నిర్వహించగా ముగ్గురికి పాజిటివ్
- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి స్వర్ణ కుమారి

**వికారాబాద్, రాజముద్ర న్యూస్:** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 6 నుండి 11 వరకు నిర్వహిస్తున్న ఆరోగ్య అవగాహన కార్యక్రమాలలో భాగంగా గురువారం హెచ్ ఐ వి, ఎయిడ్స్ నివారణ, అవగాహన ర్యాలీని వికారాబాద్ మున్సిపల్ కార్యాలయం నుండి సిద్ధార్థ స్కూల్ వరకు నిర్వహించడం జరిగినది. ఈ ర్యాలీని మున్సిపల్ కార్యాలయం వద్ద జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి స్వర్ణకుమారి జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీలో జిల్లా పరిషత్ సీఈఓ శ్రీ సుధీర్, ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ రవీంద్ర యాదవ్, జి జి హెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ రాజ్యలక్ష్మి , మున్సిపల్ కమిషనర్, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణకు పనిచేస్తున్న దివ్యదశ, సంపూర్ణ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం మున్సిపల్ కార్యాలయంలో హెచ్ఐవి, ఎయిడ్స్ బారిన పడే అవకాశం ఉన్న వారికి రక్త పరీక్షలు నిర్వహించడం జరిగినది. ఈ క్యాంపును మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం అనన్య, మున్సిపల్ కౌన్సిలర్లు విజయలక్ష్మి, మల్లికార్జున్ గౌడ్, పుష్పలత, అశోక్ కుమార్ సందర్శించారు. ఈ క్యాంపు నందు 152 మందికి స్క్రీనింగ్ నిర్వహించగా ముగ్గురికి హెచ్ఐవి పాజిటివ్ గా రావడం జరిగినది. హెచ్ఐవి పాజిటివ్ వచ్చినవారికి ఏ ఆర్ టి సెంటర్ నందు వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయడం జరుగుతుంది. అనంతరం వారికి చికిత్స అందిస్తూ వ్యాధి తీవ్రత పెరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియజేయడం జరుగుతుందన్నరు. ప్రత్యేకంగా హెచ్ఐవి ఎయిడ్స్ సోకకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించడం జరిగినది. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, హెచ్ఐవి, ఎయిడ్స్ ప్రోగ్రాం అధికారి పరిగి జైలులోని ఖైదీల ఆరోగ్య పరిరక్షణ కోసం గురువారం నిర్వహించిన హెచ్ఐవి, ఎయిడ్స్, కంటి పరీక్షల స్క్రీనింగ్ క్యాంపును పరిశీలించి జైలు సూపరిండెంట్ రాజ్ కుమార్ కు ఖైదీల ఆరోగ్య పరిరక్షణ కోసం తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలిపారు. 77 మంది ఖైదీలకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు.



## శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి గుడి పునర్నిర్మాణానికి చివరి వరకు సహకరిస్తా

**మాజీ ఎంపీపీ లోయపల్లి నర్సింగరావు**

**రామారెడ్డి రాజముద్ర న్యూస్:** రామారెడ్డి మండలం మద్దికుంట గ్రామంలో వెలిసిన శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయంలో గురువారం రోజున మాజీ ఎంపీపీ లోయపల్లి నరసింహారావు ప్రత్యేక పూజలు నిర్వహించారు, ప్రభు పంతులు ధూప దీప నైవేద్యాలతో అభిషేకం నిర్వహించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు, అనంతరం ఆలయ కమిటీ వారు దాతలకు కాలువలతో సన్మానం చేశారు లోయపల్లి నర్సింగరావు శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణానికి తనవంతుగా 20 లక్షల రూపాయలు అందజేస్తానని, అలాగే దాతలు సహకారంతో సుమారు కోటి రూపాయల వరకు విరాళాలు సమకూర్స్తానని తెలిపారు, ఆలయానికి తన వెంట వచ్చిన నాయకులు తమ వంతు గా తమకు తోచిన కాడికి పెద్ద మొత్తంలో విరాళాలు అందజేశారు, ఆలయ పునర్నిర్మాణానికి చివరి వరకు తన సహాయ సహకారాలు ఉంటాయని, మీరు కూడా ఐక్యమత్యంతో పనిచేయాలని తెలిపారు. తన జీవిత ప్రస్థానం బుగ్గ రామలింగేశ్వర స్వామి నుండి ప్రారంభమైందని, ఆ స్వామివారి ఆశీస్సులతో ఇంతవరకు ఎదగానని ఆ స్వామి వారిని ఎన్నటికీ మర్చిపోనని ఈ సందర్భంగా తెలిపారు, అనంతరం గోశాలను, వృద్ధ ఆశ్రమమును అన్నదాన సత్రం ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ లచ్చిరెడ్డి, ప్రభు పంతులు, గణేష్ పంతులు, ఆయన వెంట వచ్చిన వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, నాయకులు,, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఖమ్మం జిల్లాలో మద్యం మాఫియా పంజా నిబంధనలు ఖూనీ.. పాలన అచేతనం!

- ప్రభుత్వ ఖజానా నిండుతుంది? కుటుంబ వ్యవస్థ కూలుతుంది?
- బహిరంగ మద్యపానానికి అడ్డేది? రోడ్లే బార్లుగా మారుతుంటే అధికారులు ఎక్కడ?




**ఖమ్మం, రాజముద్ర న్యూస్:** ఖమ్మం జిల్లాలో మద్యం మాఫియా సాగిస్తున్న అరాచకం పరాకాష్టకు చేరింది. చట్టం కళ్ళు కప్పి కాదు.. చట్టం నీడలోనే నిబంధనలను తుంగలో తొక్కుతూ సిండికేట్ వ్యవస్థ రాజ్యమేలుతోందా?. ఖమ్మం రూరల్ లో కొందరు బడా వ్యాపారులు చేతులు కలిపి, సిండికేట్‌గా ఏర్పడి జిల్లా వ్యాప్తంగా మద్యం సామ్రాజ్యాన్ని శాసిస్తున్నారు. ఐదు, ఆరు వైన్ షాపులు ఉన్న చోట హోల్‌సేల్ వ్యాపారులతో కుమ్మక్కై, కృత్రిమ డిమాండ్ సృష్టించి సామాన్యుడిని నిలువునా దోచుకుంటున్నారు. వైన్ షాపుల్లో ఉండాల్సిన మద్యం బెల్టు షాపుల్లో ప్రత్యక్షం అవుతుంది. తద్వారా, గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితి మరీ దయనీయంగా మారుతుందనే సమాచారం. బెల్టు షాపులు ఉండకూడదు అన్న నిబంధన కాగితాలకే పరిమితమై, నేడు పల్లె పల్లెనా మద్యం ఏరులై పారుతోంది. ఈ బెల్టు షాపుల కారణంగా కుటుంబ వ్యవస్థలు చిన్నాభిన్నమవుతున్నాయి. రెక్కాడితే గానీ డొక్కాడని నిరుపేదలు తమ సంపాదనను మద్యం షాపులకే ధారపోస్తూ అప్పుల ఊబిలో కూరుకుపోతుంటే, ఆ కుటుంబాల్లోని మహిళలు, పిల్లలు దిక్కుతోచని స్థితిలో రోదిస్తున్నారు. గరిష్ట విక్రయ ధర అనేది కేవలం బోర్డులకే పరిమితమైంది. బెల్ట్ షాపుల్లో ప్రతి సీసాపై 20 నుండి 30 రూపాయల వరకు అదనంగా వసూలు చేస్తూ, పేదవాడి కష్టార్జితాన్ని జుర్రుకుంటున్న ఈ 'లిక్కర్ దందా'పై అధికారుల నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం శోచనీయం. ఇంత జరుగుతున్నా, ఎక్సైజ్ అధికారులు మాత్రం కేవలం 'ప్రభుత్వ ఆదాయం' అనే లెక్కల చుట్టూ తిరుగుతూ, గ్రామాల్లో జరుగుతున్న ఈ సామాజిక విధ్వంసాన్ని కన్నెత్తి చూడకపోవడం సిగ్గుచేటు. మరోవైపు, బహిరంగ మద్యపానం సభ్య సమాజం తలదించుకునేలా చేస్తోంది. రోడ్ల పక్కనే, విచ్చలవిడిగా వాహనాలను అడ్డుపెట్టుకుని మరీ మద్యం కొనుగోలు చేయడం పరిపాటైంది. పర్మిట్ రూములు కేవలం నామమాత్రంగా మారి, మద్యం ప్రియులు బహిరంగ ప్రదేశాలనే బార్లుగా మార్చేస్తున్నారు. అటుగా వెళ్లే మహిళలు, పాఠశాల విద్యార్థులు భయాందోళనల మధ్య రాకపోకలు సాగిస్తున్నారు. యువత ఈ విచ్చలవిడితనాన్ని చూసి పెడదోవ పడుతుంటే, వారి భవిష్యత్తును కాపాడాల్సిన బాధ్యత గల అధికారులు మౌన ముద్ర వహించడం వెనుక ఉన్న మర్మమేమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ ఖజానా నిండటం ముఖ్యం కాదని, ప్రజల ప్రాణాలు, సామాజిక క్రమశిక్షణ ముఖ్యమని గుర్తించాలి. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, ఈ మద్యం సిండికేట్ గుట్టు రట్టు చేయాలని, బహిరంగ మద్యపానాన్ని అరికట్టి జిల్లాలో చట్టబద్ధమైన పాలనను పునరుద్ధరించాలని ప్రజలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు.

# జర్నలిస్టుల సంక్షేమం కోసం





- కాప్రా ప్రెస్ క్లబ్ చేస్తున్న కృషి అభినందనీయం
- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఏఎస్ రావునగర్, రాజముద్ర న్యూస్:** జర్నలిస్టుల సంక్షేమం కోసం కాప్రా ప్రెస్ క్లబ్ చేస్తున్న కృషి అభినందనీయం అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. సమాజానికి నిష్పక్షపాత సమాచారాన్ని అందించే జర్నలిస్టులు అనేక సవాళ్లు ఎదుర్కొంటున్నారని, వారి సంక్షేమం కోసం కాప్రా ప్రెస్ క్లబ్ ముందుకు రావడం చాలా సంతోషమని పేర్కొన్నారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, ఆర్థిక భద్రత, ఆరోగ్య సదుపాయాలు వంటి అంశాలలో కాప్రా ప్రెస్ క్లబ్ చేపడుతున్న కార్యక్రమాలు ప్రశంసనీయమని ఆయన అభిప్రాయపడ్డారు. మీడియా సమాజానికి నాల్గవ స్థంభంగా నిలుస్తుందని, జర్నలిస్టుల అభివృద్ధి ద్వారా ప్రజాస్వామ్యం మరింత బలపడుతుందని తెలిపారు. భవిష్యత్తులో కూడా జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం తరపున అవసరమైన సహకారం అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త అంజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఏఎస్ రావు నగర్ డివిజన్ అధ్యక్షుడు కేశెట్టి ప్రసాద్, మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విటల్ నాయక్, బిఆర్ఎస్ ఏఎస్ రావునగర్ డివిజన్ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకుడు టిల్లు యాదవ్, బిజెపి డివిజన్ అధ్యక్షురాలు తుమ్మల సంధ్య రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు వెంకటాచలం, సంపత్ రావు, కె. ఉమ శ్రీధర్, సోమేష్ నాయుడు, రాజు యాదవ్, మురళీ దేవ్ గౌడ్, కాప్రా ప్రెస్ క్లబ్ సలహాదారులు ఏంపల్లి పద్మారెడ్డి, బెలిదే అశోక్, అధ్యక్షులు మెరుగు చంద్రమోహన్, ప్రధాన కార్యదర్శి ముత్యం ముఖేష్ గౌడ్, కోశాధికారి రామచంద్రమూర్తి, ఉపాధ్యక్షులు యావాపురం రవి, దొమ్మాటి కిరణ్ కుమార్ రావు, గార్లపాటి శ్రీనివాస్ రావు, గోవిందుకుంట్ల ఆంజనేయులు, సంయుక్త కార్యదర్శి డి. శ్రీనివాస్, కె. వెంకట్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు ఓ. నరసింహ, కీర్తి శ్రీనివాస్, మాజీ కోశాధికారి యాటరాజు, కార్యవర్గ సభ్యులుగా బుడంపల్లి నిరంత్ గౌడ్, తొడుపునూరు బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## నేలకొండపల్లి ఎమ్మార్వో ని మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి నాయకులు



**ఖమ్మం, రాజముద్ర న్యూస్:** నేలకొండపల్లి భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో నూతనంగా వచ్చిన నేలకొండపల్లి మండల తహసిల్దారి ని బి జె పి మండల కమిటీ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి మల్లెబోయిన గోవిందరావు, నాయకులు సూరేపల్లి జ్ఞానరత్నం, సయ్యద్ మోహినుద్దీన్, పుట్టా సత్యనారాయణ, బానోతు శ్రీనివాసరావు పాల్గొన్నారు

# ఇసుక దందా



- సరిహద్దు దాటే రవాణా
- టిప్పర్ల దూకుడు పెరుగుతోంది
- పోలీసుల దాడి.. రెండు వాహనాలు పట్టివేత
- నియంత్రణ ఎక్కడ? ప్రజల ఆగ్రహం

**అశ్వారావుపేట, ఏప్రిల్ 09 రాజముద్ర న్యూస్:**

ఆంధ్ర ప్రాంతం నుండి తెలంగాణలోకి అక్రమంగా ఇసుక రవాణా భారీగా కొనసాగుతోంది. ఎత్తుకొచ్చి అమ్ముకో.. చెప్పినంత ధరకు దాటిపో అన్నట్టుగా ఈ దందా నిర్బంధం లేకుండా సాగుతోంది. పెద్ద టిప్పర్లతో రై రై అంటూ వేగంగా దూసుకొస్తూ ఇసుకను తరలించి సొమ్ము చేసుకుంటున్న దృశ్యాలు స్థానికులను కలవరపెడుతున్నాయి. అనునిత్యం జరుగుతున్న ఈ అక్రమ రవాణా కారణంగా సరిహద్దు ప్రాంతాలు ఇసుక మార్గాలుగా మారిపోయాయి. అశ్వారావుపేట ఆంధ్ర ప్రాంతానికి సరిహద్దుగా ఉండటంతో, అదే అవకాశంగా తీసుకుని పెద్ద ఎత్తున ఇసుకను తరలిస్తున్నారు. పాపిడిగూడెం వంటి గ్రామాల్లో గతంలో భారీగా ఇసుక నిల్వ చేసి, అక్కడి నుండి తెలంగాణలోకి తరలించిన ఘటనలు కూడా వెలుగులోకి వచ్చాయి.గురువారం నాడు గోప్య సమాచారం ఆధారంగా పోలీసులు చర్యలు చేపట్టి, రెండు భారీ ఇసుక టిప్పర్లను పట్టుకున్నారు. వాటిని పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశారు. వాహనాల వివరాలు, రవాణా మార్గాలు, దందాకు సంబంధిత వ్యక్తులపై సమాచారం సేకరిస్తున్నారు.పలువురు వరుసగా ఫిర్యాదులు చేస్తున్నప్పటికీ, ఈ దందా పూర్తిగా ఆగడం లేదు. అప్పుడప్పుడు చర్యలు కనిపిస్తున్నా, నిరంతర నియంత్రణ లోపంతో అక్రమ రవాణా మరింత పెరుగుతోంది. ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.సరిహద్దు ప్రాంతాల్లో కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేసి, అక్రమ ఇసుక రవాణాను పూర్తిగా అరికట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు కఠిన చర్యలు తీసుకోకపోతే ఈ దందా మరింత విస్తరించే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

**కేసు నమోదు.. దర్యాప్తు కొనసాగుతోంది:** పట్టుబడిన ఇసుక టిప్పర్లపై కేసు నమోదు చేసి, సంబంధిత వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు. దందా వెనుక ఉన్న నెట్వర్క్‌పై దర్యాప్తు కొనసాగుతోంది.



# మట్టి మోసం

- జోరు కొనసాగుతోంది
- ట్రాక్టర్లు, జెసిబిలతో మట్టి తొలక
- అధికారులు ఎక్కడ?

**అశ్వారావుపేట, ఏప్రిల్ 09 రాజముద్ర న్యూస్:**

అశ్వారావుపేట మండలం ఆశుపాక గ్రామంలో గురువారం నాడు మట్టి దందా భారీగా చోటుచేసుకుంది. రై రై అంటూ పరిగెత్తే ట్రాక్టర్లు, జెసిబిల సహాయంతో, మట్టిని పెద్ద ఎత్తున తోలుతూ గ్రామాలను చుట్టి ఉన్న పల్లెలా మారుస్తున్న దృశ్యం కనిపించింది.పరిమితి లేకుండా ఈ దందా కొనసాగుతున్నప్పటికీ, మట్టిని ఆపేవారు ఎక్కడా కనిపించలేదు. మట్టి యధేచ్ఛగా తొలకబడుతున్నది చూసి స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "మట్టిని ఆపేవారు ఎక్కడా కనిపించరే, పరిమితి ఎవరు ఇచ్చారో కూడా తెలియదు. అధికారులు నిజంగా ఈ దందాకి అనుమతి ఇచ్చారా, చేతులుగానే జరుగుతోందా?" అని ప్రశ్నిస్తున్నారు.గ్రామస్తులు స్థానిక అధికారుల దృష్టి ఈ సమస్యపై మరలాలి అని కోరుతున్నారు. రహదారులు, పల్లెలు మట్టితో కప్పబడకుండా, సముచిత పరిమితులు పెట్టి, దందాకు ఆపాదారులు తీసుకోవాలని పలు వర్గాలు విజ్ఞప్తి చేస్తున్నారు. మట్టితో పల్లెలు, పొలాలు పూర్తిగా నశిస్తుండటంతో ఇరు రైతులు, నివాసితులు భయపడి ఉన్నారు. ప్రజల ఆవేదనను గమనించి, అధికారులు తక్షణమే మట్టితొలకలపై నియంత్రణ విధించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# డ్రైవర్ డేంజర్.!

- లైసెన్స్ లేకే రోడ్లపై రౌడీషీట్
- మద్యం మత్తులో ప్రాణాలపై పందెం
- పిల్లల బస్సులకే ఢీ.. భయం గుబాళిస్తోంది
- నిఘా లేక నియంత్రణ సున్నా

**అశ్వారావుపేట, ఏప్రిల్ 09 రాజముద్ర న్యూస్:**

అశ్వారావుపేట మండలంలో ట్రాక్టర్ల దూకుడు ప్రమాదాలకు దారితీస్తూ ప్రజలను భయాందోళనలకు గురి చేస్తున్న పరిస్థితి స్పష్టంగా కనిపిస్తోంది. ట్రాక్టర్ల వేగం ఎక్కువ, డ్రైవర్ల దూకుడు అధికంగా ఉంది. కొందరు డ్రైవర్లు "నాకు అడ్డు లేదు, అదుపు లేదు, నా వేగానికి, నా దూకుడుకు అడ్డొస్తే గుద్దీ పడేస్తా, చంపి పడేస్తా" అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు.చాలా ట్రాక్టర్లకు సరైన డ్రైవింగ్ లైసెన్స్‌లు లేవు. కొందరు పూర్తి మద్యం మత్తులోనే ట్రాక్టర్లు నడిపిస్తూ, రోడ్లపై అడ్డగోలు వేగంతో దూసుకుపోతున్నారు. ఇలాంటి నిర్లక్ష్యం పల్లె నుండి పట్టణం వరకు అన్ని ప్రాంతాల్లో కొనసాగుతోంది. ప్రజల ప్రాణాలకు ముప్పుగా నిలిచే విధంగా డ్రైవర్ హోరు కనిపిస్తోంది.చదువుకుంటున్న పిల్లల బస్సులను కూడా వదలకుండా, ట్రాక్టర్ల దూకుడుతో భయపెట్టడం, గుద్దే ప్రయత్నాలు చేయడం డ్రైవర్ల.. తీరుగా మారింది. స్కూల్ బస్సులు వెళ్తున్నా వేగం తగ్గించకుండా హార్న్‌లతో భయం సృష్టిస్తూ, రోడ్డు మొత్తం ఆక్రమిస్తూ దూసుకుపోతున్నారు. ప్రత్యేకంగా అశ్వారావుపేట మండలంలో ఈ దృష్టాంతాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ట్రాక్టర్ల వేగం, దూకుడు, దందా ఎక్కువగా ఉండటం, అడగడానికి కూడా ఎవరు లేరు, ప్రశ్నిస్తే "గుద్దేస్తా" అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. ట్రాక్టర్లపై నిఘా లేకుండా, నియంత్రణ సున్నా. కనీస పత్రాలు కూడా లేవు.పల్లెలోనుండి పట్టణం వరకు ట్రాక్టర్ల వేగానికి ప్రజలు భయపడే స్థాయికి చేరారు. ట్రాక్టర్లు అదుపు లేకుండా, డీజెలా హోరుతో, నిర్లక్ష్యంతో ప్రజలపై దూసుకువస్తున్నారు. కొత్తగా ఏర్పడుతున్న ఈ దూకుడు డ్రైవింగ్ పరిస్థితులు తీవ్ర విమర్శలకు దారితీస్తున్నాయి. ప్రజలు, సంబంధిత శాఖలను వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. లైసెన్స్ లేని ట్రైవర్లపై కఠిన చర్యలు, మద్యం మత్తులో డ్రైవింగ్ చేసే డ్రైవర్లపై శిక్షలు, నియంత్రణ లేకుండా వుండే ట్రాక్టర్లను సీజ్ చేయడం వంటి తక్షణ చర్యలు అవసరమని కోరుతున్నారు. ఇవి లేకపోతే మరిన్ని ప్రమాదాలు తప్పవని హెచ్చరికలు వినిపిస్తున్నాయి.

# మొక్కు పాదయాత్ర

- నారాయణపురం నుంచి ద్వారకతిరుమల దారి

**అశ్వారావుపేట, ఏప్రిల్ 09 రాజముద్ర న్యూస్:**

ఐదో వార్డు గెలుపు సందర్భంగా చేసిన మొక్కును చెల్లించేందుకు నారాయణపురం గ్రామంలో పాదయాత్ర ప్రారంభమైంది. వార్డు నెంబర్ చందా అలేఖ్య తెలిపిన వివరాల ప్రకారం, ఎన్నికల సమయంలో గెలిస్తే కాలినడకన వెంకటేశ్వర స్వామి (చిన్న వెంకన్న బాబు) దర్శనం చేసుకుంటామని మొక్కుకున్నట్లు చెప్పారు. గెలుపు అనంతరం అదే మొక్కును నెరవేర్చే సంకల్పంతో ఈ పాదయాత్ర కొనసాగుతోంది.

మెచ్చా నాగేశ్వరరావుకు మంచి జరగాలని కోరుతూ భక్తి భావంతో ఈ ప్రయాణం చేపట్టినట్లు తెలిపారు. నారాయణపురం గ్రామానికి చెందిన చందా లక్ష్మీ నరసయ్య కుటుంబ సభ్యులు, అనుచరులు కలిసి కాలినడకన ద్వారకతిరుమల వైపు ప్రయాణం ప్రారంభించారు.ఈ పాదయాత్ర సుమారు రెండు రోజులు కొనసాగనుంది. భక్తులు మొక్కులు చెల్లించి ఆశీస్సులు పొందాలనే ఉద్దేశంతో ముందుకు సాగుతున్నారు. పాదయాత్రలో చందా కుమారస్వామి, సురేష్, మధులత, చందా రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# జన్మదిన సంబరాలు

- భద్రాద్రి కొత్తగూడెంలో బిఆర్ఎస్ వేడుక

**అశ్వారావుపేట, ఏప్రిల్ 09 రాజముద్ర న్యూస్:**



అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలో భద్రాద్రి కొత్తగూడెం బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు పుట్టినరోజు ఘనంగా జరుపుకున్నారు.వేడుకలో మండల అధ్యక్షుడు వెంకన్నబాబు, మండల నాయకులు మోహన్ రెడ్డి, ప్రకాష్, గొడవర్తి వెంకటేశ్వరరావు, టౌన్ అధ్యక్షులు సంపూర్ణ, మండల యువనాయకులు, మాజీ సర్పంచ్ నారం రాజశేఖర్,యువనాయకులు సురేష్, అనిల్, దుర్గారావు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం స్నేహభావంతో, ఉత్సాహంగా, శాంతమైన వాతావరణంలో జరిగింది.



# అభివృద్ధి అడుగులు

- ములకలపల్లిలో పనుల ప్రారంభం
- రైతులు, పేదలకు లాభం

**ములకలపల్లి, ఏప్రిల్ 09 రాజముద్ర న్యూస్:**

ములకలపల్లి మండలంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ విస్తృతంగా పర్యటిస్తూ పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. రామచంద్రాపురం, చాపరాలపల్లి గ్రామాల్లో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులకు మద్దతు తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో కలిసి గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. కుమ్మరిపాడు గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. గుట్టగూడెం గ్రామంలో పూర్తయిన ఇళ్ల గృహప్రవేశం నిర్వహించారు.డ్వాక్రా మహిళల కోసం సమావేశ మందిర నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. మాదారం గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయం, సీసీ రోడ్ల పనులను ప్రారంభించారు. మండల కేంద్రంలోని రైతువేదికలో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ఎంపీడీవో కార్యాలయం ప్రాంగణంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. పర్యటనలో అనారోగ్యంతో ఉన్న పలువురిని పరామర్శించారు. మండల అభివృద్ధి కోసం కట్టుబడి ఉన్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమాల్లో మండల నాయకులు, అధికారులు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పెనుబల్లి ధర్నా

- తహసిల్దార్ కు మెమోరాండం

**సత్తుపల్లి, ఏప్రిల్ 09 రాజముద్ర న్యూస్:**

పెనుబల్లి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి మెమోరాండం అందజేశారు.రైతుల ధాన్యం కొనుగోలు, కాటాల సమస్యలపై నిరసనగా కేంద్రాలను వెంటనే ప్రారంభించి కాటాలు వేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి, సర్పంచులు, యువనాయకులు తదితరులు పాల్గొన్నారు.



## డీఎస్సీలో డిపిఎస్ఈ అభ్యర్థులకు అవకాశాలు కల్పించాలి

### ప్రైమరీ స్థాయికి ప్రత్యేక పోస్టుల కోసం డైరెక్టర్‌ను ఆశ్రయించిన అభ్యర్థులు

**హైదరాబాద్ ఏప్రిల్9 రాజముద్ర న్యూస్:**



డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ నవీన్ నికోలస్‌ను డిపిఎస్సి అభ్యర్థులు మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా వారు తమ వినతిపత్రాన్ని సమర్పిస్తూ, 2018 నుంచి ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరంగా తెలియజేశారు.డిప్లమా ఇన్ ప్రీస్కూల్ ఎడ్యుకేషన్ (డిపిఎస్సి) పూర్తి చేసినప్పటికీ ఇప్పటి వరకు నిర్వహించిన డీఎస్సీ నియామకాల్లో తమకు అర్హత కల్పించకపోవడం వల్ల ఉపాధి అవకాశాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రీ-ప్రైమరీ విద్యను బలోపేతం చేయాలనే ప్రభుత్వ లక్ష్యాన్ని సాధించాలంటే, ప్రత్యేక శిక్షణ పొందిన తమలాంటి అభ్యర్థులకు తగిన అవకాశాలు కల్పించడం అవసరమని సూచించారు.తమ వినతిపత్రంలో ప్రస్తుత డీఎస్సీ నోటిఫికేషన్లలో డిపిఎస్సి అర్హతను చేర్చి ప్రీ-ప్రైమరీ తరగతుల బోధన కోసం ప్రత్యేక పోస్టులను సృష్టించాలని కోరారు. నర్సరీ నుండి రెండవ తరగతి వరకు చిన్నారుల అభ్యాసానికి ప్రత్యేక నైపుణ్యాలు అవసరమని, ఈ నేపథ్యంలో ప్రీస్కూల్ ఎడ్యుకేషన్‌లో శిక్షణ పొందిన అభ్యర్థులను నియమించడం ద్వారా విద్యా ప్రమాణాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు.ఇంకా, ప్రభుత్వ సమగ్ర విద్యా విధానంలో భాగంగా పూర్వ ప్రాథమిక తరగతులను ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న నేపథ్యంలో, డిపిఎస్సి అభ్యర్థులకు వాలంటరీ లేదా కాంట్రాక్ట్ ఆధారంగా నియామకాలలో ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.తమ సమస్యలను సహానుభూతితో పరిశీలించి త్వరితగతిన న్యాయం చేయాలని అభ్యర్థులు డైరెక్టర్‌ను వేడుకున్నారు. ఈ అంశంపై అధికారులు సానుకూలంగా స్పందించి, సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిసింది.

# ట్యాంకర్ ప్రమాదం

**బోనకల్, ఏప్రిల్ 09 రాజముద్ర న్యూస్:**

జగ్గయ్యపేటకు చెందిన రామంజనేయ ట్రాన్స్‌పోర్ట్ ఫ్లై యాష్ ట్యాంకర్ (AP39 T 6979) కొత్తగూడెం నుండి జగ్గయ్యపేటకు వెళ్తుండగా పెద్దాబెరెల్లి గ్రామం మలుపు వద్ద బోల్తా పడింది. అతివేగంతో డ్రైవర్ నియంత్రణ కోల్పోవడం కారణంగా ప్రమాదం జరిగింది.ట్యాంకర్ కింద పడిన డ్రైవర్ చక్రపాణి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.





# క్వార్టర్ ఫైనల్లో ఆయుశ్..

## తొలి రౌండ్‌లోనే సింధు, ప్రణయ్ ఇంటికి..!



భారత యువ షట్లర్ ఆయుష్ శెట్టి అదుర్స్ అనిపించాడు. ప్రతిష్ఠాత్మక బ్యాడ్మింటన్ ఆసియా ఛాంపియన్‌షిప్స్‌లో సీనియర్లు తేలిపోగా.. ఈ కుర్రాడు మాత్రం క్వార్టర్ ఫైనల్‌కు దూసుకెళ్లాడు. గురువారం చీ యు జెన్(చైనీస్ తైపీ)ను చిత్తు చేసిన ఆయుశ్ టైటిల్‌పై ఆశలు రేపుతూ క్వార్టర్స్‌లో అడుగుపెట్టాడు. పురుషుల సింగిల్స్‌లో హెచ్‌హెచ్ ప్రణయ్ చేతెలెత్తేయగా.. మహిళల సింగిల్స్‌లో పీవీ సింధు సైతం మొదటి రౌండ్‌లో ఓటమితో ఇంటిదారి పట్టింది. చైనా వేదికగా జరుగుతున్న బ్యాడ్మింటన్ ఆసియా ఛాంపియన్‌షిప్స్‌లో గురువారం భారత్‌కు మిశ్రమ ఫలితాలు ఎదు-రయ్యాయి. ఫేవరెట్‌గా బరిలోకి దిగిన పీవీ సింధు తొలి రౌండ్‌లో, హెచ్‌ఎస్ ప్రణయ్ క్వార్టర్స్‌కు ముందే నిష్క్రమించారు.

# అగ్రస్థానానికి వైశాలి..

## క్యాండిడేట్స్ చెస్ టోర్నీ



**సైప్రస్ :** ప్రతిష్టాత్మక క్యాండిడేట్స్ చెస్ టోర్నీలో భారత యువ గ్రాండ్‌మాస్టర్ వైశాలి రమేశ్‌బాబు అద్భుత ప్రదర్శన కొనసాగుతున్నది. బుధవారం జరిగిన తొమ్మిదో రౌండ్ పోరులో వైశాలి 1-0 తేడాతో భారత్‌కే చెందిన ప్రపంచ చాంపియన్ దివ్యాదేశ్‌ముఖ్‌పై విజయం సాధించింది. ఆఖరి వరకు ఆసక్తికరంగా సాగిన పోరులో వైశాలిదే పైచేయి అయ్యింది. ఈ విజయంతో తొమ్మిది రౌండ్లు ముగిసే సరికి వైశాలి 5.5 పాయింట్లతో అగ్రస్థానంలోకి దూసుకొచ్చింది. వైశాలితో పాటు జు జినర్(చైనా) సంయుక్తంగా టాప్‌లో ఉంది. మరోవైపు ఓపెన్ విభాగంలో వీ యి(చైనా)తో జరిగిన తొమ్మిదో రౌండ్ గేమ్‌ను ఆర్ ప్రజ్ఞానంద డ్రాగా ముగించుకున్నాడు. విజయం కోసం ఇరువురు ప్లేయర్లు కడదాకా హోరాహోరీగా పోరాడారు. ప్రజ్ఞానంద 3.5 పాయింట్లతో కొనసాగుతుండగా, జావోకిర్ సింద్రోవ్ 6.5 పాయింట్లతో టాప్‌లో ఉన్నాడు.

# షూటర్లకు నిరాశ



**గ్రానడా (స్పెయిన్) :** ఐఎస్ఎస్ఎఫ్ రైఫిల్, పిస్టల్ షూటింగ్ వరల్డ్ కప్‌లో తొలిరోజే పసిడి పతకంతో బోణీ కొట్టిన భారత్‌కు రెండో రోజు నిరాశ ఎదురైంది. పురుషుల పది మీటర్ల ఎయిర్‌పిస్టల్ క్వాలిఫికేషన్ బరిలో నిలిచిన ముగ్గురు షూటర్లు.. టాప్-8 ర్యాంకును దక్కించుకున్నవారు పాల్గొనే ఫైనల్‌కు అర్హత సాధించడంలో విఫలమయ్యారు. మంగళవారం జరిగిన మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో పాలక్‌తో కలిసి స్వర్ణం గెలిచిన ఆంధ్రప్రదేశ్ కుర్రాడు ముకేశ్.. అర్హత రౌండ్లలో 579 పాయింట్లు స్కోరు చేసి 14వ స్థానంలో నిలిచాడు. భరద్వాజ్ ఆకాశ్ పదో స్థానం (580), మాలిక్ ఉజ్వల్ (577) 22వ స్థానంలో నిలిచాడు.



# సూపర్ ఛేజింగ్

## నైట్ రైడర్స్‌పై లక్నో గెలుపు సూపర్ విక్టరీ



- భారీ స్కోరు చేసినా కాపాడుకోలేకపోయిన బౌలర్లు
- గెలుపు ముంగిట కోల్‌కతా బోల్తా
- ఫలించని బౌలర్ సునీల్ వ్యూహం

**కోల్‌కతా, ఏప్రిల్ 9:** ఐపీఎల్ టోర్నీలో భాగంగా గురువారం ఈడెన్ గార్డెన్స్ వేదికగా కోల్‌కతా నైట్ రైడర్స్, లక్నో సూపర్ జెయింట్స్ మధ్య జరిగిన మ్యాచ్ అభిమానులను మునివేళ్లపై నిలబెట్టింది. ఆఖరి బంతి వరకు ఉత్కంఠభరితంగా సాగిన ఈ పోరులో లక్నో జట్టు 3 వికెట్ల తేడాతో అద్భుత విజయాన్ని నమోదు చేసింది. టాస్ గెలిచిన లక్నో కెప్టెన్ ముందుగా బౌలింగ్ ఎంచుకున్నాడు. తొలుత బ్యాటింగ్ చేసిన కోల్‌కతా నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 181 పరుగులు చేసింది. లక్ష్య ఛేదనలో లక్నో జట్టు 7 వికెట్లు కోల్పోయి ఆఖరి బంతికి విజయాన్ని అందుకుంది.





### కోల్‌కతా బ్యాటింగ్ తీరు

ముందుగా బ్యాటింగ్ చేపట్టిన కోల్‌కతా బ్యాటర్లు సమష్టిగా రాణించారు. అంగ్క్రిష్ రఘువంశీ 33 బంతుల్లో 45 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అజింక్య రహానే 24 బంతుల్లో 41 పరుగులతో అద్భుత ప్రదర్శన చేశాడు. చివర్లో రోవ్‌మన్ పావెల్ కేవలం 24 బంతుల్లోనే అజేయంగా 3గీ పరుగులు సాధించి జట్టుకు భారీ స్కోరును అందించాడు. లక్నో బౌలర్లలో దిగ్వేష్ రాఠీ, ఎం సిద్ధార్థ్, ఆవేశ్ ఖాన్ తలా ఒక వికెట్ పడగొట్టారు. కోల్‌కతా బ్యాటర్లు నిలకడగా ఆడుతూ స్కోరు బోర్డును పరుగులు పెట్టించారు.

### అదరగొట్టిన లక్నో బ్యాటర్లు

182 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన లక్నో జట్టుకు మిడిలార్డర్ బ్యాటర్లు అండగా నిలిచారు. ముఖ్యంగా ఎం చౌదరి 27 బంతుల్లో అజేయంగా 54 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఆయుష్ బదోని సైతం 34 బంతుల్లో 54 పరుగులతో రాణించాడు. ఐడెన్ మార్క్రమ్ 15 బంతుల్లో 22 పరుగులు చేశాడు. కోల్‌కతా బౌలర్లలో అనుకూల్ రాయ్ 2, వైభవ్ అరోరా 2 వికెట్లు పడగొట్టగా సునీల్ నరైన్ ఒక వికెట్ తీశాడు. చివర్లో మ్యాచ్ ఉత్కంఠగా మారినా చౌదరి అద్భుత బ్యాటింగ్‌తో లక్నోకు సంచలన విజయాన్ని అందించాడు.

# తొలి టైటిల్ కోసం ఎదురుచూపులు

- ఆర్సీబీనే కాదు, చెన్నై-ముంబైకి తప్పని నిరీక్షణ!
- అత్యంత ప్రజాదరణ పొందిన టీ20 లీగ్ ఐపీఎల్
- 45 రోజుల్లోనే టైటిల్‌ను కైవసం చేసుకున్న రాజస్థాన్
- టైటిల్ కోసం చెన్నై-ముంబైకి తప్పని నిరీక్షణ




**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్).. ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన టీ20 లీగ్. అలాంటి టాప్ టోర్నీలో ప్రతి ఫ్రాంచైజీ టైటిల్ గెలవాలని చూస్తోంది. ఇందుకోసం ప్రతి జట్టు తీవ్రంగా పోరాడుతుంది. అయితే కొన్ని జట్లు ప్రారంభంలోనే ట్రోఫీని అందుకోగా.. మరికొన్ని జట్లు సంవత్సరాల తరబడి ఎదురుచూడాల్సి వచ్చింది. ఐపీఎల్ చరిత్రలో తొలి టైటిల్ గెలవడానికి జట్లు తీసుకున్న రోజుల సంఖ్య చూస్తే.. ఆసక్తికరమైన గణాంకాలు ఉన్నాయి. ఆ డీటెయిల్స్ ఏంటో ఓసారి చూద్దాం. ఐపీఎల్ తొలి సీజన్ 2008లోనే రాజస్థాన్ రాయల్స్ అద్భుత ప్రదర్శనతో టైటిల్ అందుకుంది. రాజస్థాన్ కేవలం 45 రోజుల్లోనే టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఐపీఎల్‌లో కొత్తగా ఎంట్రీ ఇచ్చిన గుజరాత్ టైటాన్స్ కూడా 64 రోజుల్లోనే తమ తొలి ట్రోఫీని అందుకుంది. ఇక డెక్కన్ చార్జర్స్ 401 రోజుల్లో టైటిల్ సాధించింది. ఇక ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన చెన్నై సూపర్ కింగ్స్‌కు కూడా కొంత నిరీక్షణ తప్పలేదు. 737 రోజులు తర్వాత చెన్నై తమ తొలి టైటిల్ అందుకుంది. చెన్నై 2008లో ఫైనల్ చేరినా.. ఫైనల్లో ఓడిపోయింది. మరోవైపు సన్‌రైజర్స్ హైదరాబాద్ 1153 రోజులు ఎదురుచూసి.. 2016లో ట్రోఫీ గెలుచుకుంది. 2013లో ఐపీఎల్‌లో ఎంట్రీ ఇచ్చిన హైదరాబాద్.. మూడో ఏడాదిలో కప్ అందుకుంది. కోల్‌కతా నైట్ రైడర్స్ మొదటి కప్ అందుకోవడానికి 14గీగీ రోజులు పట్టింది. ఐపీఎల్‌లో అత్యంత విజయవంతమైన జట్లలో ఒకటైన ముంబై ఇండియన్స్ కూడా తొలి టైటిల్ కోసం 1864 రోజులు వేచి చూడాల్సి వచ్చింది. టాప్ జట్లకు కూడా ప్రారంభంలో టైటిల్ గెలవడం ఎంత కష్టమో ఈ గణాంకాలు చూస్తే అర్థమవుతుంది. ఈ జాబితాలో అత్యంత ఆశ్చర్యకరమైన విషయం అంటే.. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 18 ఏళ్ల తర్వాత తొలి ట్రోఫీని అందుకుంది. ఎంతో మంది స్టార్ ఆటగాళ్లు ఉన్నప్పటికీ.. ట్రోఫీ మాత్రం అందని ద్రాక్షగానే మిగిలింది. ఎట్టకేలకు 6255 రోజుల తర్వాత తొలి ఐపీఎల్ టైటిల్ కైవసం చేసుకుంది. మొత్తానికి ఈ గణాంకాలు ఒక విషయాన్ని స్పష్టంగా చెబుతున్నాయి. ఐపీఎల్‌లో విజయం సాధించడం అంత సులభం కాదు. కొన్ని జట్లు తక్కువ సమయంలోనే చరిత్ర సృష్టిస్తే.. మరికొన్ని జట్లు ఏళ్ల పాటు ఎదురుచూడాల్సి వచ్చింది. ఇదే ఐపీఎల్ ప్రత్యేకత అని చెప్పాలి.

# రాకాలో అల్లు ద్విపాత్రాభినయనం

## రమ్యకృష్ణ కూడా కీ రోల్

అల్లు అర్జున్ నటిస్తున్న 'రాకా' చిత్రం ప్రస్తుతం సినీ రంగంలో సంచలనంగా మారింది. దర్శకుడు అట్లీ రూపొందిస్తున్న ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్ లుక్ విడుదల కావడంతోనే భారీ చర్చ మొదలైంది. విడుదలైన ఫస్ట్ లుక్‌లో అల్లు అర్జున్ పూర్తిగా కొత్తగా కనిపించారు. ముందు గుండు, వెనుక కొద్దిగా జుట్టుతో, ముఖాన్ని చేతులతో కప్పకున్న తీరు భయానకంగా, రహస్యంగా ఉంది. సగం మనిషి, సగం తోడేలు స్వరూపంలో కనిపించనున్నట్టు ఈ చిత్రం సూచిస్తోంది.ఈ చిత్రంలో దీపిక పదుకొణెళి ప్రధాన కథానాయికగా నటిస్తోంది. ఆమె పాత్ర యోధురాలిగా ఉంటుందని సమాచారం. మరో వైపు రమ్యకృష్ణన్ కూడా కీలక పాత్రలో కనిపించనుందనే వార్తలు వినిపిస్తున్నాయి. అల్లు అర్జున్ ఫస్ట్ లుక్‌పై స్పందించిన రమ్యకృష్ణ.. 'పరిధులను దాటి వెళ్లే అనుభవానికి సిద్ధంగా ఉండండి' అని చెప్పడం ఆమె పాత్రపై మరింత ఆసక్తిని పెంచింది. ఈ చిత్రంలో అల్లు అర్జున్ రెండు పాత్రల్లో కనిపించనున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. ఒకటి నాయక పాత్ర కాగా, మరొకటి ప్రతినాయక స్వభావం కలిగిన పాత్రగా ఉంటుందని సమాచారం. ప్రస్తుతం విడుదలైన రూపం ప్రతినాయక పాత్రదేనని చెబుతున్నారు. ఈ చిత్రంలో ఒకరి కంటే ఎక్కువ కథానాయికలు ఉండొచ్చని ప్రచారం జరుగుతోంది. సమంత రూత్ ప్రభు, రష్మిక మంధాన పేర్లు వినిపిస్తున్నప్పటికీ దీనిపై ఇంకా అధికారిక ప్రకటన లేదు. ఇక 'రాకా' అనే పదానికి రాక్షసుడు, పౌర్ణమి చంద్రుడు వంటి అర్థాలున్నాయి. ఈ చిత్రంలో నాయకుడి లోపల ఉన్న చీకటి, విధ్వంసక శక్తిని చూపించేలా ఈ పేరును ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. ఈ చిత్రాన్ని అత్యంత భారీ వ్యయంతో నిర్మిస్తున్నారు. విజ్ఞానకథాంశం, అసాధారణ శక్తుల నేపథ్యంతో ఈ చిత్రం రూపొందుతున్నట్లు సమాచారం. వచ్చే ఏడాది వేసవిలో ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని యోచిస్తున్నారు.






# డెకాయిట్ బ్లాక్ బస్టర్ అందుకోవాలి


కొన్ని రోజుల నుంచి సోషల్ మీడియాలో 'డెకాయిట్' సందడి కనిపిస్తోంది. అడివి శేష్ హీరోగా షానియల్ డియో తెరకెక్కించిన ఈ చిత్రం ఏప్రిల్ 10న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో టీమ్‌కు అందరూ ఆల్ ది బెస్ట్ చెబుతున్నారు. తాజాగా నటి సమంత టీమ్‌పై ప్రశంసలు కురిపించారు. ఈ చిత్ర నిర్మాత సుప్రియను ఉద్దేశించి ఇన్‌స్టాలో స్టోరీ పెట్టారు. 'సుప్రియ.. 'డెకాయిట్' కోసం నువ్వు పడిన కష్టం, నీ పట్టుదల, సినిమాపై నీకున్న అంకితభావం అన్నీ నేను స్వయంగా చూశాను. బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకోవడానికి నీకంటే ఎవరూ అర్హులు కారు. దేవుడి ఆశీస్సులు నీకు ఎప్పుడూ ఉండాలి' అని సమంత అన్నారు. 'డెకాయిట్' విజయం సాధించాలని కోరుకుంటూ టీమ్‌కు ముందుగానే శుభాకాంక్షలు తెలిపారు. రొమాంటిక్ యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కింది. శేష్ సరసన మృణాల్ నటించగా.. బాలీవుడ్ నటుడు, దర్శకుడు అనురాగ్ కశ్యప్ విలన్‌గా కనిపించనున్నారు. విడుదల తేదీ ప్రకటించిన నాటినుంచి చిత్రబృందం జోరుగా ప్రచారం చేసి సినిమాపై ఆసక్తిని రెట్టింపు చేసింది. టీజర్, ట్రైలర్ ఆకట్టుకునేలా ఉండడంతో దీనిపై అంచనాలు నెలకొన్నాయి.



# పెద్దిలో పాట కోసం నాయికాన్వేషణ

రామ్‌చరణ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న 'పెద్ది' సినిమాలోని ప్రత్యేకగీతాన్ని త్వరలోనే తెరకెక్కించ నున్నారు. అందుకు సంబంధించిన సన్నాహాలు ఊపందుకున్నాయి. ఆ గీతంలో రామ్‌చరణ్‌తో కలిసి ఆడిపాడే కథానాయికని ఎంపిక చేయడంపై చిత్రబృందం దృష్టిపెట్టింది. ఇప్పటికే పలువురు కథానాయికల పేర్లు ప్రచారంలోకి వచ్చాయి. తాజాగా... తెలుగమ్మాయి మానస వారణాసి కూడా ఈ రేసులోకి వచ్చింది. ఇటీవలే ప్రేక్షకుల ముందుకొచ్చిన 'కపుల్ ఫ్రెండ్లీ' సినిమాతో ఆకట్టుకున్నారు మానస వారణాసి. చిత్రబృందం పరిశీలనలో ఆమె పేరు ఉన్నట్టు తెలుస్తోంది. రామ్‌చరణ్ కథానాయకుడిగా బుచ్చిబాబు సానా దర్శకత్వంలో 'పెద్ది' తెరకెక్కుతోంది. జాన్వీకపూర్ కథానాయిక. వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీశ్ కిలారు నిర్మిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంస్థలు సమర్పిస్తున్నాయి. తుదిదశ చిత్రీకరణలో ఉన్న ఈ సినిమా విడుదల తేదీపైన త్వరలోనే స్పష్టత రానుంది.





# నేషనల్ సినీ అకాడమి అవార్డ్స్

## ఉత్తమ నటులుగా నాగచైతన్య, రష్మిక

భారతీయ సినీ పరిశ్రమలో ప్రతిష్ఠాత్మకంగా భావించే ఇండియన్ నేషనల్ సినీ అకాడమి అవార్డ్స్ 2026 విజేతలను ప్రకటించారు. ప్రతి ఏడాది దేశంలోని పలు భాషల చిత్ర పరిశ్రమలను ఒక వేదికపైకి తీసుకువచ్చే ఈ అవార్డులు, ఈసారి కూడా విశేష ప్రాధాన్యం సంతరించుకున్నాయి. తెలుగు విభాగంలో యువసామ్రాట్ నాగచైతన్య 'తండేల్' సినిమాలో తన నటనకు గాను ఉత్తమ నటుడిగా ఎంపికయ్యారు. అలాగే రష్మిక మందన్న 'ది గర్ల్‌ఫ్రెండ్' సినిమాతో ఉత్తమ నటిగా అవార్డు అందుకోనుంది. ఇప్పటికే ఈ ఇద్దరూ తెలంగాణ గద్దర్ అవార్డ్స్‌లో ఉత్తమ నటీనటులుగా గుర్తింపు పొందగా, ఇప్పుడు ఎఔఅంలో కూడా అదే కేటగిరీలో విజేతలుగా నిలవడం విశేషం. ఇక తెలుగు విభాగంలో ఉత్తమ దర్శకుడిగా అనిల్ రావిపూడి 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రానికి గాను ఎంపికయ్యారు. అదే సినిమాలో నటించిన మాస్టర్ రేవంత్ (బుల్లిరాజు)కు ఉత్తమ హాస్యనటుడిగా అవార్డు లభించింది. హీరో తేజ సజ్జా నటించిన మిరాయ్ ఉత్తమ చిత్రంగా నిలిచింది. ఈ సినిమాకే బెస్ట్ విజువల్ ఎఫెక్ట్స్ విభాగంలోనూ అవార్డు రావడం విశేషం. ఉత్తమ తొలి చిత్ర దర్శకుడిగా రామ్ జగదీష్ ('కోర్ట్') ఎంపికయ్యారు. ఇతర భాషల్లో కూడా పలువురు ప్రముఖులు అవార్డులు సొంతం చేసుకున్నారు. తమిళంలో దుల్కర్ సల్మాన్ ఉత్తమ నటుడిగా, సిమ్రాన్ ఉత్తమ నటిగా ఎంపికయ్యారు. కన్నడలో రిషబ్ శెట్టి 'కాంతార: చాప్టర్ 1' చిత్రంతో ఉత్తమ నటుడు, దర్శకుడు అవార్డులు అందుకోగా, అదే సినిమా ఉత్తమ చిత్రంగా కూడా నిలిచింది. మలయాళంలో నివిన్ పౌలీ ఉత్తమ నటుడిగా నిలిచారు. హిందీలో రణవీర్ సింగ్ ఉత్తమ నటుడిగా, యామీ గౌతమ్ ఉత్తమ నటిగా ఎంపికయ్యారు.ఈ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం ఏప్రిల్ 16న ముంబైలో జరగనుంది. ఈ వేడుకకు టాలీవుడ్ హీరో రానా దగ్గుబాటి మరియు బాలీవుడ్ ఫిల్మ్ మేకర్ కరణ్ జోహార్ హోస్టులుగా వ్యవహరించనున్నారు.సీనియర్ నటి రేఖ, ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్‌తో పాటు పలువురు సినీ ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు.



# హారర్ కామెడీతో కొరియన్ కనకరాజు

వరుణ్ తేజ్ కథానాయకుడిగా రానున్న చిత్రం 'కొరియన్ కనకరాజు'. రితికా నాయక్ కథానాయిక. మేర్లపాక గాంధీ దర్శకత్వం వహిస్తున్నారు. హారర్ కామెడీ కథకి ఇండియా - కొరియా నేపథ్యాన్ని జోడించి రూపొందిస్తున్న చిత్రమిది. తమన్ సంగీతం అందిస్తున్నారు. తాజాగా ఫస్ట్ సింగిల్ అప్‌డేట్ ఇస్తూ టీమ్ ఫన్నీ వీడియోను విడుదల చేశారు. ఏప్రిల్ 11న ఈ పాటను విడుదల చేయనున్నట్లు తెలిపారు. సాంగ్స్ 'ఓజీ' స్థాయిలో ఉండాలని తమన్‌తో వరుణ్‌తేజ్ సరదాగా చెప్పారు.

CHIEF EDITOR BY KANCHARLA ATCHUTA RAO PUBLISHED AND OWNED BY KANCHARLA UPENDRA D.NO. 1-86-3, LIG-230/5, SECTOR 5, MVP COLONY, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 530017. RNI.Title.Code:-APTEL/25/42169. PRINTED BY CHAITANYAVARADHI PRINTERS D.NO. 3-39, BHARNIKAM VILLAGE & POST, PARAVADA MANDAL, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 531021. E-MAIL: kanchanamediaprint@gmail.com CELL: 8374758861